# వికారాబాద్‌లో అగ్ని ప్రమాదం

## -మంటల్లో చిక్కుకున్న ఓ మహిళ, ఇద్దరు పిల్లలు సురక్షితం

వికారాబాద్ మే 17 (ఎకిస్ ప్రెస్ న్యూ స్);వికారాబాద్ లో అగ్ని ప్రమాదం ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున పట్టణంలో రామయ్యగూడ రోడ్డులో ఉన్న ఓ హార్డ్ వేర్ షాప్ లో ప్రమాదవశాత్తు మంటలు అలుముకున్నాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి పక్క భవనానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంతో పరిసర ప్రాంతంలో భారీగా పొగ కమ్మేయడంతో స్థానికులు భయాందోళనతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసుల, ఫైర్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. మంటల్లో చిక్కుకున్న ఓ మహిళ, ఇద్దరు పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఫైర్ ఇంజిన్ తో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో హార్డ్ వేర్ షాప్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com


**చురక**

సమస్యలపైన పోరు
సర్వత్రా మంచికే
సద్బుద్ధి లోపిస్తే
సత్ఫలితం కంచికె

అధికారంలున్నప్పుడు
అణచబడ్డ ఉద్యమాలు
అవే వారి భవిష్యత్తుకు
అయే నేడు మాధ్యమాలు



-వేల్పుల నారాయణ


హైదరాబాద్ శనివారం 18-5-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :30 సంచిక:222 పేజీలు:6 వెల: రూ.1/-


# తెలంగాణా రాష్ట్రంలో భూములకు రెక్కలు

**-రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి**
**-అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి**
**-పన్నుల ఎగవేత లేకుండా కఠినచర్యలు చేపట్టాలి**
**-పక్కా ప్రణాళికతో అధికారులు ముందుకు వెళ్లాలి**
**-అవసరమైన సంస్కరణలు చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం**

హైదరాబాద్ మే 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠినచర్యలు చేపట్టాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పె రిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆదేశించారు. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. గతేడాది వచ్చిన

ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి కొన్ని శాఖల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. బడ్జెట్‌లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతినెలా టార్గెట్‌ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను సిఎం రేవంత్ ఆదేశించారు. జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలిప్రధానంగా రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. జీఎస్టీ ఆదాయాన్ని పెంచేందుకు పక్కాగా ఫీల్డ్ విజిట్‌ను అధికారులు చేయాలని, ఆడిటింగ్ నిరంతరం జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని సిఎం రేవంత్ ఆదేశించారు. వాణిజ్య శాఖలో ఇంతకాలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని, జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులను రేవంత్ హెచ్చరించారు.

స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం ఎందుకు తగ్గింది..?గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్‌లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలపై సిఎం ఆరా తీశారు. అక్రమంగా మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయి. కానీ, అదే స్థాయిలో రెవెన్యూ రాబడుల్లో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా వచ్చే ఆదాయం ఎందుకు పెరగలేదని ఈ సందర్భంగా సిఎం రేవంత్ అధికారులను ప్రశ్నించారు. చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ, విక్రయాల ధరలకు పొంతన లేకపోవటం ప్రధాన కారణమని అధికారులు సిఎంతో పేర్కొన్నారు. ఎక్కడెక్కడ, ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి?

గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచిందని, ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉందని అధికారులు సిఎం రేవంత్‌తో పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుందని, ఈ ధరల సవరణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎక్కడెక్కడ, ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి, వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్‌లు దేనికి ఎంత సవరించాలన్నది శాస్త్రీయంగా నిర్ధారణ జరగాలని, స్టాంపులు రిజిస్ట్రేషన్ విభాగం నిబంధనలను పక్కాగా పాటించాలని సిఎం చెప్పారు. రాష్ట్ర రాబడి పెంపుతో పాటు స్థిరాస్థి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను నిర్మించండి?ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేర ఉంది, ప్రస్తుతం దానిని తగ్గించాలా, పెంచాలా అన్న విషయాలను కూడా అధ్యయనం చేయాలని సిఎం రేవంత్ సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఇప్పటికే చాలాచోట్ల అద్దె భవనాల్లో ఉన్నాయని, రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు ఇప్పటికీ చెట్ల కింద నిలబడే ఉంటున్నారని అధికారులు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. పబ్లిక్ యుటిలిటీకి సేకరించిన స్థలాలను గుర్తించి కొన్నిచోట్ల అధునాతనంగా మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సిఎం అధికారులకు సూచించారు.

ఇసుక కొరత రాకుండా చూడాలిసామాన్యులకు, చిన్న చిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను ఎక్కడికక్కడ అరికట్టాలని ఆదేశించారు

# మా ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతుంది

**-గెలిచినత పేదల కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకోబోతున్నాం**
**-ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాన మోడీ**

లక్నో మే 17(ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎన్నికల్లో దేశం కోసం పనిచేసే ఎన్డీఏ, దేశంలో అస్థిరతను పెంచే ఇండియా కూటమి మధ్య పోరు జరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. దేశ ప్రజలు బీజేపీవైపే ఉన్నారని.. ఎన్డీఏ విజయం ఖాయమని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాన మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. . మా ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టబోతుందన్నారు. గెలిచినత పేదల కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకోబోతున్నామని చెప్పారు. మీ ఓటు వల్లే రామమందిరం నిర్మాణం జరిగిందన్నారు. బలమైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్లే రామమందిరం సాధ్యమైందని ప్రధాని అన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. వాళ్లు మోడీని తిట్టడమే పనిగా పెట్టుకుంటారన్నారు. తిట్టడం కోసం మనం ఎరినైనా ఎన్నుకుంటామా?.. అలాంటి వాళ్ల వల్ల పనులు జరుగుతాయా?.. మనకు పనులు చేసే వ్యక్తి కావాలని మోడీ అన్నారు.

# నేడు రేవంత్ కేబినెట్ భేటీ .. రుణ మాఫీపై మంత్రులతో సమీక్ష

హైదరాబాద్, మే 17 :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం రేపు(శనివారం) జరుగనుంది. రాష్ట్ర పునర్విభజన జరిగి పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్నవి, తెలంగాణ, ఏపీ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై కేబినేట్? లో చర్చించనున్నారు. . విభజన చట్టంలోని హెడ్ క్వార్టర్స్ అనే పదానికి రెండు రాష్ట్రాలు భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కేవలం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని మాత్రమే హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని తెలంగాణ అంటుండగా.. హైదరాబాద్?లోని సదరు కార్పొరేషన్ అన్ని కార్యాలయాలు, భవనాలను హెడ్ క్వార్టర్స్‌గా పరిగణించాలని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది. ఈ వివాదాన్ని ముగించేందుకు కేంద్ర ప్రభుత్వం హెడ్ క్వార్టర్స్ అన్న పదానికి స్పష్టతనిస్తూ తెలంగాణ వాదనను సమర్థించగా, ఏపీ దీన్ని అంగీకరించలేదు. ఇలా రెండు రాష్ట్రాల మధ్య వివిధ అంశాలకు సంబంధించి భిన్నమైన అభిప్రాయాలు ఉండడంతో అవి అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వీటిపైనే శనివారం జరగనున్న భేటీలో చర్చించనున్నారు.

రుణమాఫీపై సమీక్ష

ఆగస్ట్ 15లోపు రైతుల రుణమాఫీ చేసి తీరాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. అందుకు సంబంధించిన నిధుల సమీకరణపై చర్చించనున్నారు. ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించి, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చ జరుగనుంది. రాష్ట్ర ఆదాయం పెంచుకునే దిశగా వనరుల సమీకరణ, ఆదాయ పెంపు ప్రత్యామ్నాయాలపై కేబినేట్‌లో చర్చిస్తారు.

మేడిగడ్డ నివేదికపై చర్చ

కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల రిపేర్లకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూన్ నుంచి కొత్త విద్యా సంవత్సరం ఆరంభమవుతుంది. స్కూల్, కాలేజీల ప్రారంభానికి ముందే అవసరమైన సన్నాహక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విద్యార్థుల నమోదు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ల పంపిణీ తదితర అంశాలను చర్చించనున్నారు.

ఇరిగేషన్ అధికారులతో సమీక్ష

కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథార్టీ (ఎన్డీఎస్ఏ) ఇచ్చిన నివేదికపై ఆ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించనున్నారు. వర్షాకాలంలో బ్యారేజీకి మరింత నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులతో చర్చించనున్నారు. ఇప్పటికే ఎన్డీఎస్ఏ చేసిన సిఫార్సులు, ఇప్పటివరకు నీటిపారుదల శాఖ తీసుకొన్న చర్యలు, వర్షా కాలంలోగా చేయాల్సిన పనులపై సమీక్షించనున్నట్లు సమాచారం.

మరోవైపు నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఈరోజు ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు, కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీర్లతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఎన్డీఎస్ఏ సూచనలను అమలు చేయడం, బ్యారేజీ మరమ్మతులకు అయ్యే వ్యయాన్ని ఒప్పందం ప్రకారం గుత్తేదారు భరించడం, దీనికి గుత్తేదారు అంగీకరించకపోతే ఏం చేయాలనే దానిపై సమగ్రంగా చర్చించనున్నట్లు సమాచారం. మరమ్మతులు చేసినా వరద స్వభావాన్ని బట్టి బ్యారేజీకి నష్టం వాటిల్లదని చెప్పలేమని ఎన్డీఎస్ఏ పేర్కొన్న నేపథ్యంలో అన్ని అంశాలను కూలంకషంగా చర్చించి కొన్ని నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ఈ సమీక్ష వివరాలను రేవంత్ కు ఆయన వివరించనున్నారు.

# విపక్ష కూటమి గెలిస్తే మీ ఆస్తులు లాగేసుకుని తమ ఓటు బ్యాంక్‌కు కట్టబెట్టేస్తారు : మోదీ

న్యూఢిల్లీ, మే 17 :లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, ఎస్పీ లక్ష్యంగా ప్రధాని మోదీ యూపీలోని పలు సభల్లో విమర్శలతో విరుచుకుపడ్డారు. హమీర్పూర్‌లో శుక్రవారం జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఎస్పీ-కాంగ్రెస్ తమ ఉద్దేశాన్ని స్పష్టంగా వెల్లడించాయని అన్నారు.

వారు తాము అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరి ఆస్తులను ఆరా తీసి వాటిలో కొంత భాగాన్ని తమ ఓటు బ్యాంక్ అయిన ఓట్ జిహాద్ ప్రజలకు కట్టబెడతామని చెబుతున్నారని ఆరోపించారు. మీ ఆస్తిని ఏ ప్రభుత్వమైనా లాగేసుకునేందుకు మీరు అనుమతిస్తారా అని మోదీ ప్రశ్నించారు. మీకు ఎంత భూమి ఉంది, ఎంత పెద్ద ఇల్లు ఉంది, మీకు బంగారం ఏమైనా ఉందా అనే వివరాలను ఆరా తీస్తూ ఎక్స్‌రే జరిపిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రస్తావించిందని ప్రధాని పేర్కొన్నారు.

# తీహార్ జైలులో కవితతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్‌లు ములాఖాత్

న్యూ ఢిల్లీ మే 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బాల్క సుమన్ లు కలిశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు తీహార్ జైలులో ఉన్న కవితతో వీరిద్దరూ ములాఖాత్ అయ్యారు. అనంతరం తిరిగి ఢిల్లీలోని తెలంగాణ భవన్ కు చేరుకున్నారు. కాగా, గత మార్చిలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ కు సంబంధించి మనిలాండరింగ్ కేసులో కవితను ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు ఆమెకు జుడీషియల్ రిమాండ్ విధించడంతో తీహార్ జైలుకు తరలించారు.

ఆ తర్వాత జైలులో ఉన్న సమయంలోనే కవితను సీబీఐ అరెస్టు చేసింది. ప్రస్తుతం ఈ రెండు కేసుల్లో తీహార్ జైలులో ఉన్నారు కవిత. పలుసార్లు బెయిల్ పిటిషన్ వేసిన కోర్టు కొట్టివేసింది. ఈక్రమంలో ఢిల్లీ హైకోర్టు ఈ నెల 24 కవిత బెయిల్ పిటిషన్ పై విచారించనుంది.

# 'నా కుమారుడ్ని మీకు అప్పగిస్తున్నా'..

## -రాయ్‌బరేలీ ఎన్నికల ప్రచారంలో సోనియా గాంధీ



లక్నో, మే 17 : కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ (రానీనితిజీ ఉజీనిటప్త్రతి) శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె తన కుమారుడ్ని మీకు అప్పగిస్తున్నానని అక్కడి ప్రజలకు తెలిపారు. 'మీరు నన్ను ఎలా ఆదరించారో రాహుల్‌ను కూడా అలా ఆదరించండి. ఆయన మిమల్ని నిరాశపర్చడు' అని అన్నారు. కుమారుడు రాహుల్ గాంధీతోపాటు కుమార్తె ప్రియాంక కూడా ఆమె వెంట ఉన్నారు.

కాగా, ఇందిరా గాంధీ, రాయ్‌బరేలీ ప్రజలు తనకు నేర్పిన పాఠాలైన అందరినీ గౌరవించడం, బలహీనులను రక్షించడం, ప్రజల హక్కులు, అన్యాయంపై పోరాడడం వంటివి రాహుల్, ప్రియాంకకు తాను నేర్పినట్లు సోనియా గాంధీ తెలిపారు. 'భయపడొద్దు. మీ పోరాట మూలాలు, సంప్రదాయాలు చాలా లోతైనవి' అని అన్నారు. అలాగే 2004 నుంచి వరుసగా ఐదుసార్లు తనను ఎంపీగా గెలిపించిన రాయ్‌బరేలీ ప్రజలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు సోనియా గాంధీ తొలిసారి రాజ్యసభ ఎంపీగా ఎన్నిక కావడంతో ఐదుసార్లు ఆమె ప్రాతినిధ్యం వహించిన రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానంలో కుమారుడు రాహుల్ గాంధీ తొలిసారి పోటీ చేస్తున్నారు.

# త్వరలో గ్రూప్ 4 అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్..

న్యూఢిల్లీ, మే 17 :లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ముగియడంతో టీఎస్‌పీఎస్సీ ఉద్యోగాల భర్తీపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే గ్రూప్-4 అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై టీఎస్‌పీఎస్సీ తాజాగా అప్‌డేట్ ఇచ్చింది. గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి సంబంధించి త్వరలోనే అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. గ్రూప్-4 అభ్యర్థుల జనరల్ ర్యాంకింగ్ జాబితాను ఈ ఏడాది ఫిబ్రవరి 9న రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో పిలవనున్నారు. అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్లు సిద్ధం చేసుకొని పెట్టుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది.

కమ్యూనిటీ, నాన్ క్రిమిలేయర్, స్టడీ సర్టిఫికేట్స్(1వ తరగతి నుంచి ఏడు వరకు), రిజర్వేషన్ కలిగి ఉంటే దానికి సంబంధించిన సర్టిఫికెట్లు, ఏజ్ రిలాక్సేషన్, క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు అందుబాటులో ఉంచుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో ఏ సర్టిఫికెట్ లేకున్నా రిజెక్ట్ అవుతారు అదనపు టైమ్ ఇవ్వడం ఉండదని టీఎస్‌పీఎస్సీ తెలిపింది.

# రాజ్యాంగాన్ని మార్చేందుకు మోదీ కసరత్తు : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మే 17 : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ యూపీలోని అమేథిలో శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్ శర్మకు మద్దతుగా ఏర్పాటైన ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగాన్ని మార్చేందుకు పూనుకున్నారని ఆరోపించారు. మే 20న ఐదో దశ ఎన్నికల్లో భాగంగా అమేథిలో పోలింగ్ జరగనుంది. తాను 42 ఏండ్ల కిందట తన తండ్రి రాజీవ్ గాంధీతో కలిసి తొలిసారి ఇక్కడకు వచ్చానని రాహుల్ గుర్తుచేసుకున్నారు.

తాను రాజకీయాల గురించి ఓనమాలు నేర్చుకుంది అమేథి గడ్డపైనేనని అన్నారు. ఆ సమయంలో అమేథిలో రోడ్లు లేవని, ఎలాంటి అభివృద్ధి లేదని చెప్పారు. ఇక్కడి ప్రజలకు, తన తండ్రికి మధ్య ప్రేమ, ఆప్యాయతలను తాను ప్రత్యక్షంగా చూశానని చెప్పారు. రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తున్నానని మీరు భావించవద్దని, తానెన్నడూ ఇక్కడి వాడినేనని అన్నారు.

ఈ ఎన్నికలు ఎంతో కీలకమైనవని, తాము రాజ్యాంగాన్ని తిరగరాస్తామని, దాన్ని విసిరిపారేస్తామని తొలిసారిగా ఓ రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేతలు బాహాటంగా చెబుతున్నారని అన్నారు. మన రాజ్యాంగం గాంధీజీ, అంబేద్కర్, నెహ్రూ సహా దేశ పౌరులందరి వారసత్వమని రాజ్యాంగ ప్రతిని చూపుతూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోట్ హాజరయ్యారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల హాల్ టికెట్లు విడుదల

హైదరాబాద్, మే 17 :ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లను ఇంటర్మీడియట్ బోర్డు నేడు (శుక్రవారం) విడుదల చేసింది. సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు హాల్ టిక్కెట్లను బోర్డు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత విద్యార్థులు తమ ఫొటో, సంతకం, పేరు, మీడియంతో పాటు రాస్తున్న సబ్జెక్టులను నోట్ చేసుకోవాలని, వాటిలో తప్పులు ఉంటే వెంటనే సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు.

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్నారు. ఫ్రెషర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

# టీఎస్ పీజీఈసెట్.. రాత పరీక్షలో స్వల్ప మార్పులు

హైదరాబాద్, మే 17 :టీఎస్ పీజీఈసెట్-2024 రాత పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసినట్లు కన్వీనర్ డాక్టర్ ఏ అరుణ కుమారి నేడు (శుక్రవారం) వెల్లడించారు. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల నేపథ్యంలో. పీజీఈసెట్ రాత పరీక్షల షెడ్యూల్ లో మార్పులు చేసినట్లు స్పష్టం చేశారు. కాగా, సవరించిన షెడ్యూల్ ప్రకారం?. జూన్ 6 నుంచి 9 వరకు జరగాల్సిన పీజీఈసెట్ రాత పరీక్షలను జూన్ 10 నుంచి 13 వరకు నిర్వహిస్తామని, అభ్యర్థులు ఈ స్వల్ప మార్పును గమనించాలని కన్వీనర్ అభ్యర్థించారు.

**నేటి కందం- నేటికీ అందం**

నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం

జోరుగ నానాటి ప్రభను
తీరుగ తెలియంగజెప్పు దివ్యభవనమున్
స్మారకముగ మది దలచుచు
నారాధించెదను సంగ్రహాలయ దినమున్

(మే 18 ప్రపంచ సంగ్రహాలయ దినోత్సవం)



-రాధశ్రీ
సెల్:9494481210

# గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి త్వరలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్: టీఎస్‌పీఎస్సీ

హైదరాబాద్ మే 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గ్రూప్-4 ఉద్యోగాల భర్తీకి సంబంధించి త్వరలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. జనరల్ ర్యాంకింగ్ జాబితాను ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీన టీఎస్‌పీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. జనరల్ అభ్యర్థులను 1:3 నిష్పత్తిలో, పీడబ్ల్యూడీ అభ్యర్థులను 1:5 నిష్పత్తిలో పిలవనున్నారు. కమ్యూనిటీ, నాన్ క్రిమి లేయర్(బీసీలకు), పీడబ్ల్యూడీ సర్టిఫికెట్స్, స్టడీ లేదా రెసిడెన్స్ సర్టిఫికెట్స్(క్లాస్ 1 నుంచి ఏడు వరకు), రిజర్వేషన్ కలిగి ఉంటే దానికి సంబంధించి డాక్యుమెంట్లు, ఏజ్ రిలాక్సేషన్, క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లు రెడీగా ఉంచుకోవాలని టీఎస్‌పీఎస్సీ సూచించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో వీటిలో ఏ డాక్యుమెంట్ సమర్పించకపోయినా ఆ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేసింది.

# కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పాలి: కేంద్ర మంత్రి సీతారామన్

న్యూఢిల్లీ, మే 17 : ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ స్వాతి మాలివాల్‌పై దాడి జరిగిన ఘటనలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ డిమాండ్ చేశారు. ఇవాళ ఆమె ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. మాలివాల్‌పై దాడికి పాల్పడిన వ్యక్తి బిభవ్ కుమార్‌తోనే సిగ్గులేకుండా కేజ్రీవాల్ తిరుగుతున్నట్లు మంత్రి ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీర్ ఈ అంశంపై పెదవి విప్పాలన్నారు. ఆయన క్షమాపణలు చెప్పాలని కోరారు. మహిళలకు వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఉన్నట్లు ఆమె ఆరోపించారు. మాలివాల్‌పై దాడి చేసిన నిందితుడు బిభవ్ కుమార్‌పై చర్యలు తీసుకుంటాని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. కానీ మరుసటి రోజే లక్నోలో జరిగిన మీడియా సమావేశంలో కేజ్రీవాల్‌తో బిభవ్ కనిపించడం ఆందోళనకరంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. సీఎం నివాసంలో కేజ్రీవాల్ వ్యక్తిగత సిబ్బంది తనపై దాడి చేసినట్లు మాలివాల్ ఆరోపించిన విషయం తెలిసిందే.

# బీజేపీకి 400కిపైగా స్థానాలు దక్కడం కల.. మోదీ ఓటమి వాస్తవం : కాంగ్రెస్

న్యూఢిల్లీ, మే 17 :బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమికి 400కిపైగా స్థానాలు వస్తాయని, తమకు సాధారణ మెజారిటీ కోసం ప్లాన్ బీ అవసరం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్ అధిర్ రంజన్ చౌధరి స్పందించారు. అమిత్ షా వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు. బీజేపీ 400కిపైగా స్థానాల నినాదం ఫలించబోదని స్పష్టం చేశారు.

బీజేపీ ఓవైపు 400కిపైగా స్థానాలు సాధిస్తామని చెబుతోందని, అయితే ఈసారి ప్రధాని నరేంద్ర మోదీకి అధికారం దక్కబోదని తాము చెబుతున్నామని అన్నారు. ఈసారి 400కిపైగా స్థానాలు కాషాయ కూటమి కల అని, మోదీ ఓటమి వాస్తవమని, ఈసారి జరిగేది ఇదేనని అధిర్ రంజన్ చౌధరి పేర్కొన్నారు. కాగా, ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ 60 కోట్ల మంది లబ్ధిదారుల సైన్యం ప్రధాని మోదీకి అండగా ఉంది. వారికి కులం, వయసుతో సంబంధం లేదు. మోదీ అంటే ఏంటి.? ఆయనకు 400 సీట్లు ఎందుకు ఇవ్వాలి.. అనేది వారికి తెలుసు అన్నారు.

'ప్లాన్ ఏ' విజయవంతమవుతుంది. 'ప్లాన్ ఏ' సక్సెస్ కావడానికి 60 శాతం కంటే తక్కువ అవకాశం ఉన్నప్పుడే 'ప్లాన్ బి' ని రూపొందించాలి. మాకు ఇప్పుడు ఆ అవసరం లేదు. ప్రధాని మోదీ అఖండ మెజారిటీతో అధికారంలోకి వస్తారని నేను ఖచ్చితంగా నమ్ముతున్నా' అని అమిత్‌షా పేర్కొన్నారు.

# 'ఏయిడ్స్'కు టీకా లేదు, నివారణే ఏకైక మార్గం...!

## (18 మే 'ప్రపంచ ఏయిడ్స్ వ్యాక్సీన్ అవగాహన దినం' సందర్భంగా)

విశ్వసమాజాన్ని వణికిస్తున్న ముఖ్య ప్రాణాంతక వ్యాధుల్లో హెచ్ఐవి-ఏయిడ్స్, ఎబోలా, క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైనవి ముందు వరుసలో ఉన్నాయి. 'హూమన్ ఇమ్యునో వైరస్ (హెచ్ఐవి)' సోకడం ద్వారా వ్యాపించే వ్యాధిని 'అర్జిత వ్యాధి నిరోధశక్తి లోప కారణ బహువ్యాధి లక్షణం (అక్వైర్డ్ ఇమ్యునో డెఫిసియెన్సీ సింగ్రోమ్) లేదా ఏయిడ్స్' అని పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా 39 మిలియన్ల, ఇండియాలో 2.3 మిలియన్ల హెచ్ఐవి-ఏయిడ్స్ సోకిన బాధితులు ఉన్నారని, 2019లోనే 1.7 మిలియన్ల మందికి సోకిందని గణాంకాలు తెలుపుతున్నాయి. నేటికీ ఏయిడ్స్‌ను శాశ్వతంగా కట్టడి చేయగల ఎలాంటి టీకా మందు అందుబాటులో లేనప్పటికీ వైద్య ఆరోగ్య, శాస్త్రసాంకేతిక సమాజం ఏయిడ్స్ టీకాను రూపొందించే క్రమంలో తీవ్ర పరిశోధనల్లో మునిగి ఉంది. ఏయిడ్స్ వ్యాధి, హెచ్ఐవి నివారణ పట్ల సంపూర్ణ అవగాహన, ఏయిడ్స్ రోగులకు చేయూత నిచ్చే సేవామూర్తులను అభినందించడంతో పాటు వ్యాక్సీన్ రూపొందించే శాస్త్రజ్ఞుల ప్రయత్నాల పట్ల ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించడం కోసం ప్రతి ఏటా 18 మే రోజున 'ప్రపంచ ఏయిడ్స్ టీకా అవగాహన దినం' జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది.

### హెచ్ఐవి-ఏయిడ్స్‌కు ఏకైక ఔషధం టీకా మందు మాత్రమే:

18 మే 1997 రోజున అమెరికాలోని మోర్గాన్ స్టేట్ యూనివర్సిటీ సమావేశంలో పాల్గొన్న నాటి అధ్యక్షుడు బిల్ క్లింటన్ మాట్లాడుతూ, ఏయిడ్స్ వ్యాధిని రూపుమాపగల వ్యాక్సీన్‌ను రూపొందించాలని శాస్త్రజ్ఞులను విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన సమాజం 18 మే 1998 రోజు నుంచి ప్రతి ఏటా "ప్రపంచ ఏయిడ్స్ టీకా అవగాహన దినం" జరుపుకోవడం ప్రారంభించారు.

అరక్షిత అక్రమ లైంగిక సంబంధాలు, రోగి రక్తం ఆరోగ్యవంతుల రక్తంలో కలవడం, తల్లి నుంచి శిశువుకు హెచ్ఐవి సోకే ప్రమాదం ఉందని మనకు తెలుసు. ఏయిడ్స్‌ను పూర్తి స్థాయిలో నిలువరించగల ఔషధాలు నేటికీ అందుబాటులో లేవు. హెచ్ఐవి-ఏయిడ్స్‌కు ఏకైక ఔషధం టీకా మందు మాత్రమే అని ప్రపంచ మానవాళి నమ్ముతున్నది. ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం వేదికగా స్వచ్ఛంధ కార్యకర్తలు, సంఘ సేవకులు, ఆరోగ్య సిబ్బంది, టీకా రూపొందించే యజ్ఞంలో అవిశ్రాంత కృషి చేస్తున్న శాస్త్రసాంకేతిక నిపుణులను గుర్తించి, కృతజ్ఞతలను తెలియజేయడం జరుగుతుంది. రాబోయే రోజుల్లో సురక్షిత, ప్రభావశీల హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా అందుబాటులోకి వస్తోందని పరిశోధనా ఫలితాలు తెలియజేస్తున్నాయి.

### హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా పరిశోధనల్లో పురోగతి:

హెచ్ఐవి వైరస్ అతి వేగంగా పరివర్తనం చెందే స్వభావం కలిగి ఉన్న కారణంగా టీకా మందు అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఫిబ్రవరి 2021లో న్యూయార్క్ 'ఐఏవిఐ - స్క్రిప్స్ రీసెర్చి ఇనిస్టిట్యూట్' చేస్తున్న పరిశోధనల్లో ఏయిడ్స్ వ్యాక్సీన్ రూపొందించే ప్రయత్నాలలో కొంత పురోగతి సాధించడం సంతోషించదగిన పరిణామం. కరోనా వైరస్‌కు టీకా రూపొందించిన మోడెర్నా - ఫైజర్ కంపెనీలు వ్యాక్సీన్ కోసం ఎంచుకున్న యం-ఆర్‌యన్ఏ ప్రక్రియను అనుసరించి హెచ్చ్ఐవి-ఏయిడ్స్ టీకాను రూపొందించే పరిశోధనలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలుస్తున్నది. ఈ పద్ధతిలో హెచ్ఐవి టీకా రూపొందితే, ఇదే పద్ధతిలో డెంగ్యూ, ఇన్‌ఫ్లుయెంజా, జికా, హెపటైటిస్-సి, మలేరియా లాంటి వ్యాధుల కట్టడికి కూడా టీకాలను రూపొందించడానికి మార్గం సుగమం అవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఐవి-ఏయిడ్స్ మ్యుటేటింగ్ టీకాలతో యాంటీబాడీలను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన రోగనిరోధక కణాల తయారీని ఉత్తేజ పరిచడంలో 'జర్మ్‌లైన్ టార్గెటింగ్' ప్రక్రియలో సఫలీకృతం కావడం విశేషం. ఈ పరిశోధనల్లో తొలి దశ క్లినికల్ ట్రయల్స్-1లో 48 మంది పాల్గొనగా, అందులో 47 మందికి ఆశించిన ఫలితాలు కనిపించాయని, ఇదే క్రమంలో ఫేజ్ ఫైనల్ ట్రయల్స్ సత్ఫలితాలను ఇచ్చిన యెడల హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా రావడానికి మరెంతో సమయం పట్టదని తెలుస్తున్నది.

హెచ్ఐవి-ఏయిడ్స్ టీకా మందు తయారీ మహాయజ్ఞంలో శాస్త్రజ్ఞులు విజయవంతం కావాలని, ఏయిడ్స్ రహిత ప్రపంచ సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం కలిగిన 'ఐఏవిఐ-స్క్రిప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్'కు ముందస్తు శుభాకాంక్షలు తెలుపుదాం. హెచ్ఐవి-ఏయిడ్స్ గూర్చి తెలుసుకుందాం, వైరస్ వ్యాప్తిని అరికడదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# బాధితులకు బాసటగా నిలుస్తున్న భరోసా కేంద్రం

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హన్మకొండ, మే 17 : (నేటినిజం ప్రతినిధి)వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులను అక్కున చేర్చుకోని వారికి అండగా నిలుస్తోందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన లైంగిక దాడుల కేసుల్లో బాధితులు వైద్య, వసతి, ఆర్థిక, న్యాయపరంగా సహకారం అందిస్తున్న భరోసా కేంద్రంలో ఈ కేసుల్లోని నిందితులకు శిక్షలు పడేవిధంగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పనితీరును అభినందిస్తూ తెలంగాణ మహిళా భద్రత విభాగం అడిషినల్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ షీకాగోయెల్ జారీచేసిన ప్రశంస పత్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా భరోసా కేంద్రం అధికారులు, సిబ్బందికి అందజేసారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ముందుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ భరోసా కేంద్రం సిబ్బందిని అభినందిస్తూ లైంగిక దాడులకు పాల్పడిన నిందితులకు శిక్షలు పడటంలో భరోసా కేంద్రం సిబ్బంది పనితీరు అభినందనీయమని, ఈ కేంద్రం సిబ్బంది ఇప్పుటి వరకు 24కేసుల్లో బాధితులకు బాసటగా నిలవడంతో పాటు నిందితులకు కోర్టు శిక్షలు విధించడంలో కీలకంగా నిలిచారు. అలాగే 335 బాధితులకు మొత్తం కలిపి ఒక కోటి ఇరువై లక్షల రూపాయలను పరిహారం క్రింద అందజేయడంతో పాటు మరో ఎనిమిది మందికి మొత్తం 14 లక్షల16 వేల రూపాయలను పరిహారాన్ని జిల్లా లీగల్ సర్వీస్ అథారీటి అందజేసారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో భరోసా కేంద్రం ఇన్స్‌స్పెక్టర్ సువర్ణ, ఎస్.ఐ శ్రావణి, ఇతర సిబ్బంది నీరజ, నవ్య, సాగరిక, సుమలత,రజిత,పవిత్ర, మౌనిక వున్నారు.

# ప్రియుడి మోజులో కట్టుకున్న భర్తను హత్యచేయించిన భార్య

హైదరాబాద్ మే 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్); హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో దారుణం జరిగింది. ప్రియుడి మోజులో కట్టుకున్న భార్తను సుఫారీ ఇచ్చి హత్యచేయించింది ఓ భార్య. గుండెపోటుతో మరణించాడని ఎవ్వరికీ అనుమానం రాకుండా దహనసంస్కారాలు కూడా చేసింది. ఈ ఘటన జరిగిన మూడు నెలల తర్వాత నిందితుడు లొంగిపోవడంతో అసలు విషయం బయటపడింది. మధురానగర్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎహైదరాబాద్ లోని ఎల్లారెడ్డి గూడలో జయప్రకాశనగర్ లోని శిఖర అపార్ట్ మెంట్ లో నివాసం ఉండే సీసీ కెమెరా టెక్నీషియన్ విజయ్ కుమార్(40)కు భార్య శ్రీలక్ష్మి (33), ఇద్దరు మగ పిల్లలు (9, 8 ఏండ్లు) ఉన్నారు. కొంత కాలంగా బోరబండకు చెందిన రాజేశ్ (30)తో శ్రీలక్ష్మి వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తోంది. వీళ్ల బంధానికి తన భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన శ్రీలక్ష్మి ప్రియుడితో కలిసి మర్డర్ కు ప్లాన్ చేసింది. భర్త పేరు మీద మేడ్చల్, ఎల్లారెడ్డిగూడలో సొంత ఇండ్లు ఉన్నాయి. భర్తను హత్య చేయించి ఎంజాయ్ చేద్దాం అనుకుంది. ఎల్లారెడ్డిగూడలో ఉంటున్న ఇల్లు వాస్తు బాగో లేదని చెప్పి శిఖర అపార్టమెంట్ కు మకాం మార్పించి మర్డర్ కు ప్లాన్ చేసింది.

# వరి ధాన్యం విషయంలో బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు సిగ్గు చేటు

## -రైతులకు బేడీలు వేసి కొట్టుకుంటూ తీసుకు వెళ్ళిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది

## - నిప్పులు చెరిగిన ఎమ్మెల్సీమహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ మే 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వరి ధాన్యం విషయంలో బిఅర్ఎస్ నాయకులు ధర్నాలు సిగ్గు చేటని ఎమ్మెల్సీమహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. గురువారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ పదేళ్లలో రైతుల సంక్షేమం కోసం ఏం చర్యలు తీసుకున్నారు.. ఏం వెలగబెట్టారు. బిఅర్ఎస్ నేతలు రైతులకు జ్ఞాపక శక్తి లేదని అనుకుంటున్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో రైతుల తో ఎలా ప్రవర్తించారో చూశాం ఖమ్మం మిర్చి రైతులకు బేడీలు వేసి కొట్టుకుంటూ తీసుకువెళ్ళలేదా అని ప్రశ్నించారు. నేరెళ్ళ రైతులు కేటీఆర్ కనుసన్నల్లో జరుగుతున్న ఇసుక మాఫియా అడ్డుకుంటే దాడులు చేశారు. పంట నష్టపోతే రైతులను పరామర్శించలేదు. మేము ధర్నా చేస్తే రైతులు ఆదరిస్తారు అని అనుకుంటున్నారు వరి వేస్తే ఉరి అన్న కేసిఅర్.. ఆయన ఫాం హౌస్ లో వరి వేసుకోలేదా..?రైతులకు పదేళ్లలో బాసటగా నిలువలేదన్నారు. ఎన్నికల సమయంలో తాయిలాలు ఇవ్వడం పది రెట్లు రైతులను ముంచడం చేశాడు. గత ప్రభుత్వం కన్న కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి లోనే ఐకేపీ సెంటర్లు తెరుచామన్నారు. గత ప్రభుత్వం కన్న ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసిందని,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరలు ఇచ్చి కొనుగోలు చేస్తుంది ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చే ప్రభుత్వం మాది కాదు. ప్రజలు ఈ నాలుగు నెలల పాలన లో సంతోషంగా ఉన్నారు. సిగ్గు లాజ్జ లేకుండా ధర్నాలు చేస్తున్నారు .రైతులకు రేవంత్ రెడ్డి త్వరలో తీపి కబురు అందజేస్తారు. ఆచరణకు సాధ్యం కానీ హామీలు కాంగ్రెస్ ఇవ్వదు కేసిఆర్ అప్పులతో..చిప్ప చేతికి ఇచ్చి వెళ్లిన ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామన్నారు..పార్లమెంట్ ఎన్నికల్లో తుడుచుకు వెళ్తున్నారు కాబట్టి ఉనికి కోసం ప్రయత్నిస్తున్నారు. కల్లల వద్ద పడిగాపులు కాచి ప్రాణాలు వదిలిన రైతులు ఎంతమందో.. కానీ కేసిఆర్ పట్టించుకోలేదు. దేశంలోనే తెలంగాణ కేసిఆర్ హయాంలో రైతు ఆత్మహత్యల్లో రెండవ స్థానం లో ఉంది. కేసిఆర్ జిమ్మిక్కులు నమ్మకండి. పదేళ్లలో బీజేపీ ప్రజలకు ఏం చేసిందో బీజేపీ నాయకులు ఆలోచించాలన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే పేదలకు మేము జరుగుతుంది అని ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ కి వస్తున్నాయి.. ఎటువంటి సంశయం లేదు. ధర్నాలు చేసేది రైతులు కాదు.. :ఖీూ నేతలుసీఎం రేవంత్ రెడ్డి చేయని వాక్యాలను అన్నట్లుగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో 6 నుంచి పది కిలోల తరుగు తీశారు. మిల్లర్లకు లబ్ది చేకూర్చి కమిషన్లు తిన్నారు. పీసీసీ చీఫ్ పదవి అడిగే హక్కు ప్రతి కార్యకర్తకు ఉంది. నేను సీనియర్ కార్యకర్తను.. నేను ప్రయత్నాలు చేస్తున్నాను. ఎవరికి అర్హత ఉంటే వాళ్లకు అధిష్టానం పీసీసీ పదవి కట్టబెడుతుంది. నాకన్నా ఎక్కువ అర్హతలు ఎవరికైనా ఉంటే వారికే ఇస్తుంది.

# రాయి బరేలిలో రాహుల్ గాంధీ ప్రచారానికి లక్నోకు వెళ్ళిన మల్లు రవి, టీపీసిసి బృందం



హైదరాబాద్ మే 17 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయి బరేలి పార్లమెంట్ నియోజక వర్గానికి ప్రచారానికి లక్నో ఎయిర్పోర్ట్ చేరుకున్న నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి బృందం. వీరిలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి ,వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి , గద్వాల జడ్పీ చైర్మన్ సరిత , నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి , నాగర్ కర్నూలు జిల్లా ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ గిరి వర్ధన్ గౌడ్, గద్వాల సీనియర్ నాయకులు తిరుపతయ్య , బయలుదేరడం జరిగింది.

# ఏపీలో హైటెన్షన్... చంద్రబాబుకు భారీగా భద్రత పెంపు

అమరావతి, మే 17 :ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్, ఆ తర్వాత కూడా హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. ఎప్పుడు ఎవరి మీద ఎటువంటి దాడులు కొనసాగుతాయన్నది అర్థం కాని పరిస్థితి ఉంది. ముఖ్యంగా టీడీపీ, వైసీపీ మధ్య ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఏపీలో చంద్రబాబు నాయుడు భద్రత విషయంలో టీడీపీ శ్రేణుల్లో ఆందోళన కనిపిస్తుంది. ఇక చంద్రబాబుకు ఎన్నికల ముందు ప్రచారం నిర్వహించే క్రమంలో కూడా ఆయన భద్రత విషయంలో అనేకమార్లు రాజకీయ వర్గాలలో చర్చ జరిగింది. ఏపీలో చంద్రబాబు కు భద్రతపై ఆందోళనల క్రమంలో టిడిపి అధినేత నారా చంద్రబాబుకు కేంద్రం భద్రతను పెంచింది.

టీడీపీ అధినేత చంద్రబాబుకు సడెన్ గా భద్రతను పెంచుతూ కేంద్రం అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. చంద్రబాబు దేశంలోనే సీనియర్ మోస్ట్ లీడర్స్ లో ఒకరు. ఆయన మూడు సార్లు సీఎం గా పనిచేశారు. మరో మూడు సార్లు ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ఏపీలో గొడవలు కొనసాగుతున్న నేపథ్యంలో చంద్రబాబుకు భద్రత పెంచాల్సిన అవసరం ఉందని కేంద్రం గుర్తించింది. దీంతో ఆయనకు హై సెక్యూరిటీ కల్పించింది.

ఈసారి ఎన్నికలు టీడీపీకి లైఫ్ అండ్ డెత్ కావడంతో బాబు ఫుల్? ఎఫర్ట్ పెట్టేశారు అని చెప్పాలి. ఇక పోలింగ్ రోజు నుంచి మొదలైన హింస ఏపీలో ఈ రోజుకూ సాగుతోంది. ఏపీలో పలు ప్రాంతాలు ఇప్పటికీ మండుతున్నాయి. ఎపుడు ఎవరికి ఏ రకమైన ప్రమాదం పొంచి ఉందో అర్థం కావడంలేదు. దీంతో కేంద్రం సడెన్ గా బాబుకు భద్రత పెంచేసింది. ఏపీలో ఇపుడు ఉన్న రాజకీయ వాతావరణం వేడిగా ఉన్న నేపథ్యంలో చంద్రబాబుకి భద్రత పెంచాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. ఈ మేరకు చంద్రబాబు భద్రత కోసం 12, 12 రెండు బ్యాచులు గా 24 మంది ఎస్పీజీ బ్లాక్ క్యాట్ కమాండోలను కేటాయించారు.

భద్రత పెంచిన కేంద్ర హోం శాఖ

దీనికి ముందు బాబు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, కరకట్ట వద్ద, చంద్రబాబు నాయుడు నివాసం వద్ద, అలాగే గన్నవరం ఎయిర్ పోర్ట్ నుండి కరకట్ట మార్గాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అలాగే బాబు నివాసం వద్ద కూడా కేంద్ర అధికారులు గత రెండు రోజులుగా పరిశీలించి ఆయన ఎక్కడెక్కడ తిరుగుతారు.. ఆయా ప్రాంతాలలో ఉన్న భద్రతాపరమైన సమస్యలు ఏమిటి అన్నది గుర్తించి మరీ కేంద్ర హోం శాఖకు నివేదిక పంపడంతో బాబుకు భద్రత అమాంతం పెరిగింది. అయితే బాబుకు ముప్పు పొంచి ఉందని గతంలో కూడా కేంద్రం నుంచి హెచ్చరికలు వచ్చాయి. దానికి తగినట్లుగా అప్పట్లో కూడా ఆయన భద్రతను పెంచారు.

ముందస్తు చర్యగా..

మరో వైపు చూస్తే ఏపీలో ఎవరు అధికారంలోకి వస్తారో తెలియడం లేదు. కానీ కేంద్ర ఇంటెలిజెన్స్ వర్గాల వద్ద మాత్రం ఒక కచ్చితమైన సమాచారం ఉంది అని అంటున్నారు. దాని ప్రకారం కూడా అన్నీ ఆలోచించి బాబుకు భద్రతను పెంచారని అంటున్నారు. రానున్న రోజులలో ఏపీలో మరింతగా గొడవలు జరుగుతాయన్న సమాచారం కూడా ఉండడంతో కేంద్ర బలగాలను కూడా ఏపీలో కంటిన్యూ చేస్తున్నారు.

ప్రస్తుతం చంద్రబాబుకు ఇంత ఎందుకు భద్రత పెంచారు అన్నది రాజకీయ వర్గాలలో ఆసక్తికర చర్చగా మారింది. ఆయనకు ఏమైనా ప్రమాదం పొంచి ఉందా.. ఇంటిలిజెన్స్ నివేదికలు ఇచ్చిందా.. ఎందుకీ భద్రత పెంపు అనేది ఆసక్తికరంగా మారింది. ఒక పక్క ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌లకు రక్షణ తగ్గించిన కేంద్రం, ప్రస్తుతం చంద్రబాబుకు రక్షణ పెంచటం ఢిల్లీ పొలిటికల్ వర్గాలలో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఏపీలో చోటు చేసుకుం టున్న పరిణామాలు, హింసాత్మక ఘటనలు, టీడీపీ, వైసీపీ శ్రేణుల మధ్య కొనసాగుతున్న దాడులు, అభ్యర్థుల పైన కూడా కొనసాగుతున్న ఎటాక్‌లు వెరసి జూన్ నాలుగు వరకు శాంతి భద్రతల విషయంలో ఏపీలో కొనసాగుతున్న ఆందోళనల నేపథ్యంలో చంద్రబాబుకు భద్రత పెంపు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నట్లైంది.

# 20 నుంచి సబ్సిడీ విత్తనాలు పంపిణీ

## -రైతన్నలకు ఏపి ప్రభుత్వం తీపి కబురు

## -16.19 లక్షల క్వింటాళ్ల విత్తనాలు సిద్ధం

## -చిరు ధాన్యాలపై 50 శాతం, వేరుశనగపై 40 శాతం తగ్గింపు

అమరావతి, మే 17 :ఏపీ రైతులకు శుభవార్త.. సబ్సిడీపై రైతులకు విత్తనాలు అందించనుంది జగన్ సర్కార్. ఈనెల 20వ తేదీ నుంచి సబ్సిడీపై రైతులకు విత్తనాలు అందించేందుకు సిద్ధమైంది. ఖరీఫ్ సీజన్ కోసం ఈనెల 20వ తేదీ నుంచి సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేసేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఇందుకోసం 16.19 లక్షల క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేశారు. . పచ్చి రొట్ట, చిరుధాన్యాల విత్తనాలపై 50శాతం అలాగే వేరుశనగపై 40శాతం సబ్సిడీ ఇవ్వనుంది. ఎన్ ఎఫ్ ఎస్ ఎం పరిధిలోని జిల్లాలలో వరి విత్తనాలు క్వింటాల్ 1000 రూపాయలు, మిషన్ పరిధిలో లేని జిల్లాలలో 500 రూపాయల చొప్పున సబ్సిడీ ఇస్తారు. ఈ మేరకు ఏపీ సర్కార్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సబ్సిడీ కోసం రూ.450 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# జీవన్ రెడ్డి మాల్‌కు తాళం

## –బకాయిలు చెల్లించకపోవడంతో

## –స్వాధీనం చేసుకున్న ఆర్టీసీ అధికారులు

## –హైకోర్టు ఆదేశాలు పాటించామని ప్రకటన

నిజామాబాద్, మే 17 :నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ స్థలంలో విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ నిర్మించిన జీవన్‌రెడ్డి మాల్‌ను ఆర్టీసీ అధికారులు స్వాధీనం చేసుకొన్నారు.

హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బకాయిలు చెల్లించకపోవడంతో ఆర్టీసీ నిబంధనల ప్రకారం సంస్థతో చేసుకొన్న ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు.

బకాయిలు చెల్లించడం లేదని ఆర్టీసీ అధికారులు ఈ నెల 9న మాల్‌లోని అద్దె దుకాణదారులకు ప్రకటన జారీ చేశారు. నోటీసులు అందజేయడంతో అదేరోజు సంస్థ ప్రతినిధులు కొంత మొత్తాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చారు. దీంతో స్వాధీనం చేసుకొనే నిర్ణయాన్ని వాయిదా వేశారు.

ఆర్టీసీ ఉన్నతాధికారులపై విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ యజమాని రజితారెడ్డి భర్త మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ నేత జీవన్‌రెడ్డి ఇటీవల పలు ఆరోపణలు చేశారు.

దీంతో మరోసారి మాల్‌కు వచ్చిన అధికారులు మార్చి 27న పూర్తి బకాయిలు చెల్లించాలని హైకోర్టు ఆదేశించినట్లు పేర్కొన్నారు.

గత ఏడాది అక్టోబరు నాటికి రూ. 8.65 కోట్ల బకాయిలు ఉండగా.. విడతల వారీగా కొంత మొత్తాన్ని చెల్లించారు.

కాగా రూ. 2.51 కోట్ల బకాయిలు ఉన్నాయని, హైకోర్టు ఆదేశాల ప్రకారం నెల రోజుల గడువు ఇచ్చామని, చెల్లించకపోవడంతో నిబంధనల ప్రకారం స్వాధీనం చేసుకున్నారు. అద్దె దుకాణదారులు, వినియోగదారులను బయటకు పంపించి గేటుకు తాళం వేశారు.

# స్వచ్ఛత పఖ్వాడాను ప్రారంభించిన ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మే 17 :స్వచ్ఛత ను మరియు పర్యావరణ సంబంధి స్థిరత్వాన్ని ప్రోత్సహించే దిశ లో ఈశాన్య ప్రాంత అభివృద్ధి యొక్క మంత్రిత్వ శాఖ (ఎమ్‌డిఒఎన్ఇఆర్) ఒక ముఖ్యమైన చర్య ను చేపట్టింది; 'స్వచ్ఛత పఖ్‌వాడా' ను ప్రారంభించింది. ఈ రోజు న న్యూ ఢిల్లీ లోని విజ్ఞాన్ భవన్ (ఎనెక్సీ) లో మొదలైన ఈ కార్యక్రమం పదిహేను రోజు ల పాటు అంటే 2024 మే 16వ తేదీ నుండి 2024 మే 31 వ తేదీ వరకు జరుగనుంది.

ప్రారంభ కార్యక్రమం లో భాగం గా ఎమ్‌డిఒఎన్ఇఆర్ బృందం 'స్వచ్ఛత ప్రతిజ్ఞ' ను స్వీకరించింది. స్వచ్ఛత సంబంధి కార్యక్రమాల అమలు దిశ లో నిబద్ధులమై ఉంటామని పునరుద్ఘాటించడం తో పాటు స్వచ్ఛ్ భారత్ మిశన్ యొక్క సందేశాన్ని వ్యాప్తి చేస్తాం అని వారు పేర్కొన్నారు. ఎమ్‌డిఒఎన్ఇఆర్ యొక్క కార్యదర్శి నాయకత్వం లో జరిగిన ప్రతిజ్ఞ స్వీకరణ కార్యక్రమం జీవనం లోని అన్ని దశల లోను అత్యుత్తమమైన స్వచ్ఛత అభ్యాసాల ను ఆచరణ లో పెట్టడానికి ప్రాముఖ్యాన్ని కట్టబెట్టింది.

ఎమ్‌డిఒఎన్ఇఆర్ యొక్క కార్యదర్శి ప్రసంగిస్తూ, స్వచ్ఛత కార్యక్రమాల ను ఏడాది పొడవున కొనసాగించడాని కి పెద్ద పీట ను వేయాలి అని స్పష్టంచేశారు. సిబ్బంది అంతా చురుకు గా పాలుపంచుకోవాలని, మరి పరిసరాల లో పరిశుభ్రత పట్ల సంవత్సరమంతా కూడాను చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వచ్ఛత పక్షోత్సవం (స్వచ్ఛత పఖ్ వాడా) లో భాగం గా, వేరు వేరు కార్యకలాపాల ను అమలుపరుస్తారు. ఆ యా కార్యక్రమాల లో పర్యావరణ మిత్రపూర్వకమైన కార్యక్రమాల ను గురించిన అవగాహన ను సముదాయం లో ఏర్పరచడం, ప్లాస్టిక్ పదార్థాల వినియోగాన్ని వదలుకొనేటట్లు గా చూడడం, వ్యర్థ పదార్థాల నిర్వహణ, మొక్కల పెంపకం కార్యక్రమం తో పాటు గా వీధి నాటికల వంటివి చేపట్టడం జరుగుతుంది.

పక్షోత్సవం నిర్వహణ కాలం లో ఎమ్‌డిఒఎన్ఇఆర్ మరియు తత్సంబంధి సంస్థ లు కార్యాలయం యొక్క ఆవరణ లో, చుట్టుప్రక్కల ప్రాంతాల లో స్వచ్ఛత తనిఖీల ను క్రమం తప్పక నిర్వహించడం మరియు దానికి సంబంధించిన రికార్డు ను నిర్వహించడం చేస్తాయి. దీనికి అదనం గా, విజ్ఞాన్ భవన్ (ఎనెక్సీ) లో మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల లో స్వచ్ఛత పరిరక్షణ కోసం స్వచ్ఛత సంబంధి కార్యక్రమాలను మరియు శ్రమ దానాన్ని నిర్వహించనున్నారు.

స్వచ్ఛ్ భారత్ అభియాన్ ను గురించి ప్రచారం చేయడం లో ఒక్క సంస్థ లోపలే కాకుండా, విశాలమైన సముదాయం లో ఎమ్‌డిఒఎన్ఇఆర్ ముందడుగు వేయడాన్ని 'స్వచ్ఛత పఖ్‌వాడా' ప్రతిబింబిస్తున్నది.


ప్రముఖ కవి, రచయిత,
చిత్ర కారులు
శీలా వీర్రాజు గారి
ద్వితీయ వర్ధంతి

శీలావీ రెండు పుస్తకాల
ఆవిష్కరణ

శీలావీ పేరిట ఒక కవికీ,
ఒక ఆర్టిస్టు కి అవార్డులు

1 జూన్ 2024 సా. 5-30 కి
రవీంద్రభారతి మినీహాల్ లో
వివరాలు త్వరలో...



22-4-1939
1 - 6 -2022

నిర్వహణ :
శ్రీమతి శీలా సుభద్రాదేవి
అధ్యక్షులు
శీలావీ కవిత్వ చిత్ర
కళా వేదిక

# ఆర్&డి వ్యయంపై భారతదేశంలోని టాప్ 1,000 లిస్టెడ్ కంపెనీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన ఐఐసీఏ

న్యూఢిల్లీ, మే 17 :ఈరోజు న్యూఢిల్లీలో స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసీఐ) ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్ర సలహాదారు కార్యాలయం మద్దతుతో భారతదేశంలోని టాప్ 1,000 లిస్టెడ్ కంపెనీల 'పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్‌డడి)వ్యయంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది.

ఆర్‌డడి వ్యయంపై కార్పొరేట్ అభిప్రాయాలను ఏకీకృతం చేయడంతో పాటు కంపెనీ వృద్ధికి మరియు దీర్ఘకాలంలో నిలకడగా ఉండటానికి ఆర్‌డడిలో పెట్టుబడి పెట్టాల్సిన ఆవశ్యకతను వివరించడం, ఆర్‌డడి సంబంధిత అంశాలపై అవగాహన అవసరాన్ని తెలియజేసేందుకు జరుగుతున్న పరిశోధనలో భాగంగా ఈ రౌండ్‌టేబుల్ నిర్వహించబడింది. దేశంలోని ఆర్‌డడి ల్యాండ్‌స్కేప్‌పై ఐఐసీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశోధన అధ్యయనానికి సంబంధించిన ఫలితాలపై ఇన్‌పుట్‌లను కోరడం మరియు కార్పొరేట్ నాయకుల అభిప్రాయాన్ని తీసుకోవడం ఈ రౌండ్ టేబుల్ సమావేశం లక్ష్యం ఉంది.

కార్యక్రమంలో ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్ ముఖ్య ఉపన్యాసం చేస్తూ ఆర్‌డడి డేటాను సంగ్రహించడానికి భారతదేశం బలమైన మరియు ప్రామాణిక ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. సేవ ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుండి ఉత్పత్తి ఆధారిత ఆర్థిక వ్యవస్థగా భారతదేశ ప్రయాణాన్ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రొ. సూద్ మాట్లాడుతూ..ఆర్థికవ్యవస్థలో సేవలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ఆవిష్కరణలు మరియు ఉత్పత్తి అభివృద్ధి ద్వారా మనం గ్లోబల్ ప్రాముఖ్యంలోకి దూసుకుపోతామని చెప్పారు. సృజనాత్మకత మరియు రిస్క్ తీసుకునే సంస్కృతిని పెంపొందిస్తూ ఆర్ అండ్ డిలో వ్యూహాత్మకంగా పెట్టుబడులు పెట్టాలని కంపెనీలను ఆయన కోరారు. పోటీలో నిలబడేందుకు భారతదేశం ఈ విజన్ అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థను సాకారం చేసుకోవడానికి వారధిగా ప్రభుత్వ ప్రైవేట్ నిధుల నమూనాలను స్వీకరించాలన్నారు. భారతదేశ ఆర్‌డడి ఎజెండా ఆవశ్యకతను . ప్రొ. సూద్ వివరించారు. ఇది కేవలం సంఖ్యల గురించి మాత్రమే కాదని ఇది మన భవిష్యత్తును రూపొందించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు రాబోయే తరాలకు వారసత్వాన్ని అందించడం గురించి అని ప్రొఫెసర్ సూద్‌చెప్పారు.

ఈ సందర్భంగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ జనరల్ ఉ సీఈఓ, మరియు నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ (ఎన్ఎఫ్ఆర్ఏ) చైర్‌పర్సన్ డాక్టర్ అజయ్ భూషణ్ పాండే మాట్లాడుతూ ఆర్‌డడి రంగంలో అంతర్జాతీయ అత్యుత్తమ విధానాలకు సంబంధించిన వివిధ ఉదాహరణలను ప్రస్తావించారు మరియు దేశంలో ఆర్‌డడి కార్యక్రమాలపై పన్ను రాయితీలకు సంబంధించిన అంశాలను పంచుకున్నారు. ఈఎస్‌జి (పర్యావరణ, సామాజిక మరియు పాలన) మరియు ఆర్‌డడి ప్రాముఖ్యతపై కార్పొరేట్ రంగానికి అవగాహన కల్పించాల్సిన అవసరం మరియు ప్రాముఖ్యతను కూడా ఆయన హైలైట్ చేశారు. డిజిటల్ మౌలిక సదుపాయాలలో అగ్రగామిగా మారడం ద్వారా భారతదేశం విజయవంతంగా ఉదాహరణలను స్థాపించిందని పేర్కొన్నారు. దక్షిణ కొరియా, జపాన్, చైనా, సింగపూర్, అమెరికా, ఇజ్రాయెల్ మరియు జర్మనీ వంటి దేశాల నుండి వచ్చిన కేస్ స్టడీలను హైలైట్ చేస్తూ ఆ దేశాలు తమ ఆర్‌డడి రంగాన్ని ప్రోత్సహించి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలుగా మారాయని డాక్టర్ పాండే చెప్పారు. ఈఎన్‌జి రిపోర్టింగ్ ఫ్రేమ్‌వర్క్‌లను అవలంబించడం ఈఎస్‌జీ లీడ్ ఇన్వెస్ట్‌మెంట్ పద్ధతులను ప్రోత్సహించే దిశగా కంపెనీల విధానాన్ని ఎలా మారుస్తుందో కూడా వివరించారు. అదేవిధంగా భారతదేశ ఆర్‌డడిలో అదే విధమైన వృద్ధిని ప్రోత్సహించగలదని డాక్టర్ పాండే చెప్పారు.

పిఎస్ఏ కార్యాలయ సైంటిఫిక్ సెక్రటరీ డాక్టర్ పర్విందర్ మైనీ మాట్లాడుతూ దేశంలో పరిశోధన ఉ అభివృద్ధిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను అమలు చేయడంలో తన అనుభవాలను పంచుకున్నారు. ఆవిష్కరణలను ఆర్‌డడి నడిపిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఆర్‌డడి పెట్టుబడులలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంపొందించాలని డా. మైనీ వివరించారు. సాంకేతిక పురోగతి మరియు స్థిరమైన వృద్ధి వైపు మన ప్రయాణంలో ప్రైవేట్ రంగం భాగస్వాములుగా ముందడుగు వేయాలని తెలిపారు. ఆర్‌డడి శ్రేష్ఠతకు సమిష్టి నిబద్ధత అవసరమని నొక్కి చెబుతూ, సహకార ప్రయత్నాలను ఆమె వివరించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ అడిషనల్ సెక్రటరీ శ్రీ సునీల్ కుమార్ తన ప్రసంగంలో దేశంలోని ఆర్‌డడి డేటాను సంగ్రహించడంలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం యొక్క చొరవలను హైలైట్ చేశారు. హేతుబద్ధమైన విధాన రూపకల్పన మరియు భారతీయ విధానాలతో మెరుగైన అమలుపై శ్రీ కుమార్ చేసిన పిలుపు ప్రేక్షకులను అలరించింది. ప్రభుత్వ-ప్రైవేట్ కంపెనీల డేటాబేస్‌ను ప్రత్యేకంగా ఆర్‌డడి రంగానికి సంబంధించి జోక్యాలను మరియు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడాన్ని ఆయన ప్రతిపాదించారు.

ఈ సందర్భంగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) జాయింట్ సెక్రటరీ శ్రీ ఇందర్ దీప్ సింగ్ ధరివాల్ మాట్లాడుతూ మన ప్రాచీన మూలాల నుండి ఆర్‌డడి సారాంశాన్ని వివరించారు. "పంచతంత్రం యొక్క కాలానుగుణ కథలలో మనకు మించిన జ్ఞానం కనిపిస్తుంది. మన పూర్వీకులు జ్ఞానం విలువను అర్థం చేసుకున్నారు మరియు సమాధానాలను వెతకడం, సరిహద్దులను కనుక్కోవడం మరియు సృజనాత్మకతను పెంపొందించడంలో నిజమైన పురోగతి ఉందని వారు గుర్తించారు. ఆర్‌అండ్‌డిలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ వారసత్వాన్ని గౌరవించాలని శ్రీ ధరివాల్ కార్పొరేట్ కమ్యూనిటీని కోరారు. ఇది కేవలం ఒక బాధ్యతగా కాకుండా మన దేశ భవిష్యత్తుకు పవిత్ర కర్తవ్యంగా ఉంటుందన్నారు.

మార్కెట్ క్యాపిటలైజేషన్ ద్వారా టాప్ 1,000 లిస్టెడ్ కంపెనీలలో ఆర్‌డడి ఖర్చుల వివరాలతో పాటు ఐఐసీఏ నిర్వహించిన పరిశోధన అధ్యయనానికి సంబంధించిన డ్రాఫ్ట్ ఫలితాలను భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయ పిఎస్ఏ శ్రీ బి.ఎన్. సత్పతి సమర్పించారు. ఈ పరిశోధన అధ్యయనం కంపెనీలు, రంగాలు మరియు భౌగోళిక అంశాలలో ఖర్చుల పరిమాణాన్ని పోల్చింది; పరిశ్రమలు మరియు రంగాలలో అత్యధిక ఆర్‌డడి పెట్టుబడి, మరియు నిర్దిష్ట వ్యయం అలాగే ఆర్‌డడిలో పెట్టుబడి వ్యూహాలను ఆప్టిమైజ్ చేయడానికి అవసరమైన సిఫార్సులు అందించింది.

ఐఐసీఏ, స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్ గరిమా దధీచ్ మాట్లాడుతూ "మనం ఆవిష్కరణ మరియు స్థిరత్వాల కూడలిలో ఉన్నాము. ఆర్‌డడి పట్ల మన నిబద్ధత మన భవిష్యత్తును రూపొందిస్తుంది. ఇది మన వ్యాపారాలపై మాత్రమే కాకుండా మన పర్యావరణం, సమాజం మరియు భవిష్యత్తు తరాలపై కూడా ప్రభావం చూపుతుంది. మెరుగైన నిబద్ధత, మెరుగైన రిపోర్టింగ్ పద్ధతులు, సహకారం మరియు దీర్ఘకాలిక ప్రభావం యొక్క ఆవశ్యకతను నొక్కిచెబుతూ రౌండ్‌టేబుల్ నిర్దిష్ట లక్ష్యాలను డా. దధీచ్ వివరించారు.

ఐఐసిఏలోని స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ చీఫ్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ రవి రాజ్ ఆత్రే రౌండ్ టేబుల్‌కు సహకరించారు. వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు చెందిన ఆర్‌డడి/సుస్థిరత విభాగాల నుండి దాదాపు 50 మంది సీనియర్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

సంప్రదింపుల నుండి అందిన కొన్ని కీలకమైన సిఫార్సులు ఏంటంటే ఆర్‌డడి డేటాను రియల్ టైమ్ ప్రాతిపదికన నిర్వహించడానికి మరియు ట్రాక్ చేయడానికి ఆర్‌డడి ప్రాముఖ్యతపై కార్పొరేట్ కార్యనిర్వాహకులకు అవగాహన కల్పించడానికి అంకితమైన వెబ్-పోర్టల్‌ను రూపొందించాలి. ఆర్‌డడి ప్రామాణిక నిర్వచనం ప్రామాణిక ఫార్మాట్‌లలో తప్పనిసరి ఆర్‌డడి బహిర్గతం కోసం అవకాశం, జాబితా చేయని కంపెనీల కోసం కూడా అలాంటి పరిశోధన అవసరం అని వివరించింది.

భారతదేశంలోని మార్కెట్ క్యాపిటలైజేషన్ ద్వారా టాప్ 1,000 లిస్టెడ్ కంపెనీల ఆర్‌డడి వ్యయంపై పరిశోధన అధ్యయనాన్ని స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎన్విరాన్‌మెంట్ ఐఐసిఏకి ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం అప్పగించడం గమనార్హం.

# కేన్స్ చలన చిత్రోత్సవంలో భారత్ పర్వ్ వేడుకలు



న్యూఢిల్లీ, మే 17 :చలన చిత్ర రంగంలో ప్రముఖ కార్యక్రమం అయిన 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ రెండు రోజుల క్రితం ప్రారంభమైంది. కంటెంట్, గ్లామర్ మేళవింపుతో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ పది రోజుల పాటు జరుగుతుంది.

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జరుగుతున్న ఫ్రెంచ్ రివేరాలో భారతీయ సినిమాతో పాటు భారతదేశ గొప్ప సంస్కృతి, వంటకాలు మరియు హస్తకళలు ప్రదర్శించడానికి మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న భారత్ పర్వ్ కార్యక్రమాన్ని సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ప్రారంభించారు.

భారత ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఫిక్కీ సహకారంతో జాతీయ చలనచిత్ర అభివృద్ధి సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ కు హాజరవుతున్న ప్రతినిధులు సాయంత్రం అత్యద్భుతమైన ప్రదర్శనలు, భారత వంటకాలను ఆస్వాదించారు. .గోవాలో 55వ ఐఎఫ్ఎఫ్ఐ, ఐఎఫ్ఎఫ్ఐలో భాగంగా నిర్వహించనున్న వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్ టైన్ మెంట్ సమ్మిట్ (వేవ్స్) ప్రారంభ ఎడిషన్ కు సంబంధించిన పోస్టర్లను, సేవ్ ది డేట్ పోస్టర్ ను శ్రీ సంజయ్ జాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాతలు అశోక్ అమృత్ రాజ్, రిచీ మెహతా, గాయకుడు షాన్, నటుడు రాజ్ పాల్ యాదవ్, సినీ నటుడు బాబీ బేడీ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ ఆతిథ్యంలో అంతర్లీనంగా ఉన్న ఆతిధ్య అంశాన్ని ప్రతినిధులకు పరిచయం చేయడానికి సే భారత్ పర్వ్ కోసం మెనూను ప్రముఖ చెఫ్ వరుణ్ తోట్లానీ ప్రత్యేకంగా సిద్ధం చేశారు.

ప్రముఖ గాయని సునంద శర్మ వర్ధమాన గాయకులు ప్రగతి, అర్జున్, షాన్ కుమారుడు మాహితో కలిసి పాడిన పంజాబీ పాటలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఆహుతుల హర్షధ్వానాల మధ్య మా తుజే సలాం పాటతో ప్రదర్శన ముగిసింది.

భారత్ పర్వ్ కు గౌరవనీయ అతిథులుగా నటి శోభితా ధూళిపాళ, అస్సామీ సినిమాల్లో నటించిన అస్సామీ నటి అమీ బరౌవా, సినీ విమర్శకుడు అనుపమ చోప్రా తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత చలన చిత్ర రంగం ప్రాధాన్యత, ప్రపంచ వేదికపై భారతదేశ చిత్ర రంగానికి పెరుగుతున్న ప్రభావాన్ని కార్యక్రమం చాటి చెప్పింది. .చలన చిత్రం, సంస్కృతి ,కళాత్మక సహకారాన్ని ప్రపంచ వేదికపై ప్రదర్శించిన భారతదేశ ప్రమాణాలు, సామర్థ్యాన్ని భారత్ పర్వ్ కలకాలం గుర్తించుకునే విధంగా సాగింది.






# జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష అడ్మిట్ కార్డులు విడుదల

హైదరాబాద్, మే 17 : జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పరీక్షకు అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. మే 26న జరగనున్న ఈ పరీక్ష అడ్మిట్ కార్డులను ఐఐటీ మద్రాస్ అందుబాటులోకి తీసుకొచ్చింది.

ఈ కార్డుల్ని మే 26న మధ్యాహ్నం 2.30గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జేఈఈ మెయిన్ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయడం ద్వారా హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కంప్యూటర్ ఆధారితంగా జరిగే ఈ పరీక్ష పేపర్ -1 ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, పేపర్ -2 మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగనుంది.

జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసిన విద్యార్థుల రెస్పాన్స్ షీట్లను మే 31 నుంచి అందుబాటులో ఉంచుతారు. ప్రాథమిక కీ జూన్ 2న విడుదల చేసి తుది కీ, ఫలితాలను జూన్ 9న ప్రకటిస్తారు. ఈ పరీక్షలో ర్యాంకులు సాధించిన వారికి దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీలు, ఇతర ప్రఖ్యాత యూనివర్సిటీల్లో అడ్మిషన్లు కల్పిస్తారు.

# ముందు బీసీల లెక్కలు తేల్చండి

హైదరాబాద్, మే 17 :బీసీల లెక్కలు తేల్చి న తర్వాతే.., స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువా రం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘాల నాయకులతో కలిసి మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న ట్లు తెలుస్తోందని, కులగణన, రిజర్వేషన్లను పెంచకుండా ఆ నిర్ణయం తీసుకోవద్దన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో సమగ్ర కులగణన చేపడుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నం.26ను విడుదల చేయడంతో పాటు రూ.150 కోట్లు కేటాయిస్తున్న ట్లు ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం, ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ఎన్నికలకు ముందు జారీ చేసిన జీవో నం.26 ప్రకారం, తక్షణమే కులగణన షురూ చేయాలన్నారు. ఆ తర్వాతే గ్రామ పంచాయతీ, మండల, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే బీసీలు ఆర్థికంగా బలంగా లేరన్న సాకుతో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వలేదని, రిజర్వేషన్లు పెంచకుండానే ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు తీరని నష్టం జరుగుతుందని, న్యాయపరమైన చిక్కులు ఏర్పడి శాశ్వతంగా దానికి బ్రేకులు పడే ప్రమాదం ఉందన్నారు.

ఒకటి, రెండు నెలల్లోనే శాస్త్రీయంగా బీసీల లెక్కలు తీసే అవకాశం ఉంద ని, ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు స్థానిక సంస్థ ల ఊసెత్తవద్దన్నారు. త్వరలోనే కులగణన, రిజర్వేషన్ల పెంపు, స్థానిక సంస్థల ఎన్నికలపై మేధావులు, రిజర్వేషన్ల నిపుణులతో మేధో మథన సమావేశాన్ని ఏర్పాటు చేసి స్పష్టమైన విధానాన్ని ప్రకటిసామన్నారు. సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివా స్ ముదిరాజ్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి.మణి మంజరి, జన సైన్యం అధ్యక్షులు నగేష్, సత్యం యాదవ్ పాల్గొన్నారు.

# ద్వైపాక్షిక రక్షణ సంబంధాల ను పటిష్టపరచుకోవడం కోసం ఉలాన్‌బటార్‌లో జరిగిన ఇండియా-మంగోలియా జాయింట్ వర్కింగ్ గ్రూపు 12 వ సమావేశం




న్యూఢిల్లీ, మే 17 :భారతదేశం మరియు మంగోలియా లకు చెందిన రక్షణ మంత్రిత్వ శాఖ (ఎమ్‌ఒడి) ల మధ్య జాయింట్ వర్కింగ్ గ్రూపు (జెడబ్ల్యుజి) యొక్క పన్నెండో సమావేశం 2024 మే 16 వ, 17 వ తేదీల లో ఉలాన్‌బటార్ లో జరిగింది. ఈ సమావేశాని కి భారతదేశం రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ అమితాభ్ ప్రసాద్ మరియు మంగోలియా రక్షణ శాఖ స్టేట్ సెక్రటరీ బ్రిగేడియర్ జనరల్ శ్రీ గన్ ఖుయాగ్ దావాగ్ డోర్జ్ లు సహ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం లో మంగోలియా లో భారతదేశం రాయబారి శ్రీ అతుల్ మల్హారీ గోత్సుర్వే కూడా పాల్గొన్నారు.

జాయింట్ వర్కింగ్ గ్రూపు సమావేశం సాగిన క్రమం లో ఇరు పక్షాలు రెండు దేశాల మధ్య అమలవుతున్న రక్షణ రంగ సంబంధి సహకారం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశాయి. వారు ద్వైపాక్షిక రక్షణ సహకార ప్రధానమైన వివిధ కార్యక్రమాల లో ప్రగతి ని సమీక్షించారు. అంతేకాకుండా, ఈ దిశ లో తీసుకొన్న చర్యల ను స్పష్టం చేస్తూ ఆ యా రంగాల లో సహకారాన్ని మరింత గా పెంపొందింప చేసుకొనేందుకు గల ఉపాయాల ను గుర్తించారు. ఉభయ పక్షాలు వర్తమాన భౌగోళిక రాజకీయ స్థితి పట్ల కూడా అభిప్రాయాల ను పరస్పరం తెలియ జేసుకొన్నారు.

భారతదేశం యొక్క రక్షణ పరిశ్రమ యొక్క శక్తి యుక్తుల ను గురించి సంయుక్త కార్యదర్శి ప్రముఖంగా ప్రకటించారు. మంగోలియా యొక్క సాయుధ బలగాల తో కలసి ఒక ఉపయోగకరమైన భాగస్వామ్యం కుదురుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మంగోలియా పక్షం భారతదేశం పరిశ్రమ యొక్క సత్తా పట్ల బరోసా ను వ్యక్తం చేసింది. ఇరు పక్షాలు రెండు దేశాల మధ్య సంబంధాలు వృద్ధి చెందుతూ ఉన్నాయన్న సంగతి ని కూడా గుర్తించాయి.

సంయుక్త కార్యదర్శి మరియు భారతదేశం యొక్క రాయబారి లు మంగోలియా రక్షణ శాఖ ఉప మంత్రి శ్రీ బి. బరమగ్నయి తో కూడా సమావేశం అయ్యారు. ద్వైపాక్షిక సహకారం సంబంధి అంశాల ను ఈ సందర్భం లో చర్చించారు. ప్రతినిధి వర్గం ఉలాన్‌బటార్ లో ఒక శిక్షణ సంస్థ ను సందర్శించి, అక్కడి కార్యకలాపాల ను సమీక్షించింది.

మంగోలియా తో భారతదేశానికి చాలా కాలం నుండి పాత చారిత్రిక, సాంస్కృతిక మరియు నాగరకత పరమైన సంబంధాలు ఉన్నాయి. రెండు దేశాలు ఒకదానిని మరొకటి 'ఆధ్యాత్మిక ఇరుగు పొరుగు దేశాలు' గా భావిస్తున్నాయి. ఆధునిక యుగం లో ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, మరియు బజారు ప్రధానమైన ఆర్థిక వ్యవస్థ ల వంటి విలువలు ఇరు దేశాల ను సన్నిహితం గా నిలబెడుతూ ఉన్నాయి.

# నాటుసారా నిర్మూలన లక్ష్యంగా పని చేయండి.. ఎక్సైజ్ శాఖ ఆదేశాలు



హైదరాబాద్, మే 17 : ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను చేరుకోవాలంటే అధికారులతోపాటు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ. శ్రీధర్ అన్నారు. తెలంగాణ అబ్కారీ భవన్‌లో శుక్రవారం తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది.

తెలంగాణలో మళ్లీ నాటుసారా తయారీ చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో తేలిందన్నారు. రాష్ట్రంలోని 26 ఎక్సైజ్ పోలీసు స్టేషన్ల పరిధిలో నాటుసారా తయారీ చేస్తున్నట్లు బయటపడిందన్నారు. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు కలిసి మూడు నెలల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నాటుసార తయారీ విషయంలో ప్రభుత్వం కూడా చాలా సీరియస్‌గా ఉందన్నారు.

నాటుసారాతో పాటు ఎన్నికల సందర్భంగా చాల ప్రాంతాల్లో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ వస్తున్నట్లుగా తేలిందన్నారు. నాన్‌డ్యూటి పెయిడ్ లిక్కర్‌ను తెలంగాణలోకి రాకుండా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకమైన నిఘా పెట్టి దాడులు నిర్వహించాలన్నారు. ప్రధానంగా వేసవిలో బీర్లు స్టాక్ లేదనే వార్తలు వస్తున్నాయని, రికార్డుల ప్రకారం పరిశీలిస్తే గత సంవత్సరం కంటే ఎక్కువ బీరు నిల్వలు ఉన్నట్లు తేలిందన్నారు. మద్యం దుకాణాల్లో బీర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అదేశించారు.

నాటుసారా తయారీకి వినియోగించే ముడి సరుకుల రవాణాపై ప్రత్యేక నిఘా పెంచి, దాడులు నిర్వహించి నాటుసారా తయారీని తుదముట్టించాలని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఆదేశించారు. ఆగస్టు నాటికి పూర్తిగా నిర్మూలించడానికి ప్రణాళికలు రూపొందించుకొని కార్యాచరణ చేపట్టాలని అదేశించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని రవాణా కాకుండా చర్యలు చేపట్టాలని, కల్తీ కల్లు తయారీకి వినియోగించే సిహెచ్, డైజోఫాం, ఆల్ఫాజోలమ్ లాంటి పదార్థాలను అరికట్టాలన్నారు. గంజాయి, నార్కోటిక్, ఇతర మత్తు మందుల తయారీ, దిగుమతి, అమ్మకాలపై నిఘా పెట్టాలని ఆదేశించారు. అవసరమైతే తెలంగాణలోని పలు జిల్లాల్లో పోలీసుల సహకారం తీసుకొని నాటుసారా తయారీపై ఉక్కు పాదం మోపాలని ఆదేశించారు.

# ఎంపీ వద్దిరాజు మణుగూరులో పర్యటన




ఖమ్మం, మే 17 :(నేటినిజం ప్రతినిధి): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక అసెంబ్లీ నియోజకవర్గం మణుగూరులో పర్యటించారు. ఎంపీ రవిచంద్ర బీ ఆర్ ఎస్ నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డితో కలిసి మణుగూరు తెలంగాణ భవన్‌కు శుక్రవారం మధ్యాహ్నం విచ్చేసిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తదితరులు ఆత్మీయ స్వాగతం పలికి వారిద్దరిని శాలువాలతో సత్కరించారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల జీతాల విడుదలకు వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ హామీ



కరీంనగర్, మే 17 : (నేటినిజం ప్రతినిధి) వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సందర్శనకు శుక్రవారం వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్ణన్ కి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెండు నెలల పెండింగ్ వేతనాలు మార్చ్ , ఏప్రిల్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్.బీ.ఎస్. కె డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గుండా రవీందర్ ఏడు నెలల పి.ఆర్.సి ఏరియర్స్ ఇవ్వాలని మరో వినతిపత్రం కూడా అందజేశారు. కమిషనర్ ఆర్వి కర్ణన్ ఈ విషయంలో సానుకూలంగా స్పందించి వారితో మాట్లాడారు. సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించడానికి కృషి చేస్తామని, జీతాల చెల్లింపులకు తగిన చర్యలు తీసుకుంటామని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్. బి.ఎస్.కే. డాక్టర్స్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ మెరుగు అనిల్ కుమార్ , ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ఎగ్జిట్ కమిటీ మెంబర్ నురా సంపత్ కుమార్ , సైకాలజిస్ట్ ప్రశాంత్ ఫిజియోథెరపిస్ట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు, యువత చెడు మార్గాల వైపు నడవవద్దు

**–సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**–పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలపై అవగాహన**

రాజన్న సిరిసిల్ల, మే 17 :(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు 17వ బెటాలియన్ లో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా పోలీస్ శాఖకు సంబంధించిన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, పోలీస్ శాఖలో ఉపయోగించే ఆయుధాలు మొదలు అంశాలపై శుక్రవారం అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు, యువతను క్రీడల వైపు ప్రోత్సాహించేందుకు,చేడు మార్గాల వైపు దారిమల్లకుండా ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక చొరవతో నెల రోజుల పాటుగా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, శిక్షణ శిబిరంలో ఉన్న విద్యార్థులకు పోలీస్ విధులు, పోలీసులు ఉపయోగిస్తున టెక్నాలజీ, ఆయుధలు, పోలీస్ సిబ్బంది తీసుకొనే శిక్షణ మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పోలీస్ వేసవి శిక్షణలో భాగంగా పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలపై, ఆయుధాలపై అవగాహన కల్పించినందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈసీకి చంద్రబాబు లేఖ.. ఈ-ఆఫీస్ అప్‌గ్రేడేషన్ వాయిదా వేస్తూ ఆదేశాలు

అమరావతి, మే 17 : ఏపీలో ఈ–ఆఫీస్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియ వాయిదా పడింది. గ్రామ, వార్డు సచివాలయాలకు ఈ–ఆఫీస్ అప్‌గ్రేడేషన్ ప్రక్రియను నిలిపివేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ప్రస్తుతం వాడుకలో ఉన్న వెర్షన్‌ను అప్‌గ్రేడ్ చేసే పేరుతో వైసీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోపించారు.

దీనిపై ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఏపీ సీఈవో ముకేశ్‌కుమార్ మీనాకు చంద్రబాబు లేఖలు రాశారు.

చంద్రబాబు ఫిర్యాదు నేపథ్యంలో ఎన్ఐసీ ప్రతినిధులతో సీఈవో ముకేశ్ కుమార్ మీనా సమావేశమయ్యారు. ఈ–ఆఫీస్ ప్రక్రియ అప్‌గ్రేడేషన్‌పై ఆరా తీశారు. అనంతరం అప్‌గ్రేడేషన్ ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఉన్న ఈ ఆఫీస్ వెర్షన్‌తోనే విధులు నిర్వహించాలని హెచ్‌వోడీలను ప్రభుత్వం ఆదేశించింది.


ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ

సాహితీ జిగీష

సాహితీ, సాంస్కృతిక సంస్థ

రి.నెం.289/2022

సంయుక్త ఆధ్వర్యంలో

డా. పులిగడ్డ విజయలక్ష్మి





రచించిన

'సాహితీ చంద్రిక'

గ్రంథావిష్కరణ

తేది : 22-05-2024, బుధవారం, సా॥ 5.30 గం॥లకు

వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు), హైదరాబాద్.

ముఖ్య అతిథి & గ్రంథావిష్కర్త : డా॥ కె.వి.రమణాచారి గారు, ఐ.ఎ.ఎస్ (విశ్రాంత)

సభాధ్యక్షులు : డా॥ ఓలేటి పార్వతీశం గారు, పూర్వకార్యనిర్వహణాధికారి, దూరదర్శన్

గ్రంథ పరిచయ కర్త : డా॥ ఎం.దత్తాత్రేయ శర్మ గారు, విశ్రాంత ప్రధానాచార్యులు, గురుకుల విద్యాలయాల సంస్థ

విశిష్ట అతిథి : ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు, విశ్రాంతాచార్యులు, తెలుగు శాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఆత్మీయ అతిథి : ఆచార్య టి.గౌరీ శంకర్ గారు, పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వ విద్యాలయం

గౌరవ అతిథి : డా॥ శంకరనారాయణ గారు, హాస్యావధాని

శ్రీ బండారుపల్లి రామచంద్రరావు, అధ్యక్షులు, సాహితీ జిగీష

శ్రీ రఘుశ్రీ, ఉపాధ్యక్షులు, సాహితీ జిగీష

డా॥ లలితవాణి, ప్రధాన కార్యదర్శి, సాహితీ జిగీష


# ఉత్తరప్రదేశ్‌లో మా కూటమి 40 సీట్లు గెలుస్తుంది : డీకే శివకుమార్

న్యూఢిల్లీ, మే 17 :ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని మొత్తం 80 లోక్‌సభ స్థానాలకుగాను తమ కూటమి 40 స్థానాలు గెలుస్తుందని కాంగ్రెస్ సీనియర్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. ఉత్తప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి మంచి స్థితిలో ఉన్నాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో మేం 40 సీట్లు గెలుస్తాం' అని ఆయన వ్యాఖ్యానించారు.తాను తమ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను ఇప్పుడే కలిశానని, మా 10 గ్యారంటీల గురించి ఆయన ముందు ప్రస్తావించానని డీకే చెప్పారు. ఈ సందర్భంగా ఖర్గే మరో హామీని ప్రకటించారని తెలిపారు. పేదలకు ప్రతి నెల అదనంగా 10 కిలోల ఉచిత బియ్యం ఇవ్వనున్నట్లు ప్రకటన చేశారని వెల్లడించారు. మేం ఇచ్చిన హామీలన్నీ ప్రజాసంక్షేమానికి ఉపకరించేవిగా ఉన్నందున లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మాకే అనుకూలంగా ఉండబోతున్నాయని అన్నారు.కాగా, ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. బీఎస్పీకి, సమాజ్‌వాదీ పార్టీకి, బీజేపీకి ఎక్కువ ఓటు బ్యాంకు ఉంది. ఇప్పుడు సమాజ్ వాదీ ప్రతిపక్ష ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో తమ కూటమికి 40 సీట్లు వస్తాయని డీకే ధీమా వ్యక్తం చేశారు. 2019లో బీఎస్పీ, ఎస్పీ, ఆరెల్డీ కలిసి కూటమిగా బరిలో దిగాయి. ఆ కూటమికి 15 సీట్లే వచ్చాయి. ఎన్డీఏ కూటమి 64 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్‌కు ఒక్క సీటు మాత్రమే వచ్చింది. ఈసారి కాంగ్రెస్, ఎస్పీ ఇండియా కూటమిగా బరిలో ఉన్నాయి. బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తున్నది.

# బెంగళూరు బయలుదేరిన ఎయిర్ఇండియా విమానం.. ఎమర్జెన్సీగా ఢిల్లీలో ల్యాండింగ్..!

న్యూఢిల్లీ, మే 17 :న్యూఢిల్లీ నుంచి బెంగళూరు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం శుక్రవారం సాయంత్రం తిరిగి దేశ రాజధానికి వచ్చేసింది. విమానం టేకాఫ్ తీసుకున్న తర్వాత ఎయిర్ కండిషనింగ్ యూనిట్‌లో మంటలు చెలరేగాయని సందేహాలు రావడంతో తిరిగి ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ఆ విమానంలో 175 మంది ప్రయాణికులు ఉన్నారని అధికార వర్గాలు తెలిపాయి.

విమానం టేకాఫ్ తీసుకోగానే ఎయిర్ కండిషనింగ్ యూనిట్‌లో మంటలు చెలరేగాయన్న అనుమానాల మధ్య ఎమర్జెన్సీ ప్రకటించినట్లు అధికార వర్గాల కథనం.

ముందు జాగ్రత్త చర్యగా విమానాన్ని సురక్షితంగా ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండింగ్ చేసినట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. అందులో ప్రయాణిస్తున్న వారు బెంగళూరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించాయి.

# ప్రాజెక్ట్‌లో రూ.1,140 కోట్లు నష్టం.. సొంత ప్రభుత్వంపై బీజేపీ మంత్రి ధ్వజం

న్యూఢిల్లీ, మే 17 : ప్రభుత్వ ప్రాజెక్ట్‌లో రూ.1,140 కోట్లు నష్టం జరుగుతున్నదని బీజేపీ మంత్రి ఆరోపించారు. సొంత ప్రభుత్వంపై ఆయన ధ్వజమెత్తారు. ఆ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలని, ప్రతిపాదిత ఫైల్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల కిందట బీజేపీ అధికారంలోకి వచ్చిన రాజస్థాన్‌లో ఈ సంఘటన జరిగింది. సీఎం భజన్‌లాల్ శర్మ నిర్వహిస్తున్న హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్‌లో లోపాలపై వ్యవసాయ మంత్రి కిరోడి లాల్ మీనా ధ్వజమెత్తారు. గాంధీనగర్‌లో చేపట్టనున్న హౌసింగ్ ప్రాజెక్టు వల్ల ప్రభుత్వానికి రూ. 1,146 కోట్ల నష్టం వాటిల్లుతోందని అన్నారు. అక్కడి భూమి విలువను తక్కువగా పేర్కొనడం దీనికి కారణమని ఆరోపించారు.

కాగా, సీఎం ఆధ్వర్యంలోని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జీఏడీ), క్యాబినెట్ క్లియరెన్స్ లేకుండా ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకువెళున్నారని మంత్రి మీనా విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌ను ఆపివేయాలని, ఆ ఫైల్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం భజన్‌లాల్ శర్మకు ఈ మేరకు ఆయన లేఖ రాశారు.

మరోవైపు సొంత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై బీజేపీ మంత్రి మీనా అభ్యంతరం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి కాదు. గత నెలలో కూడా తూర్పు రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్ట్ కింద విక్రయించిన భూమిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులో అవినీతి జరిగిందని ఆరోపించారు.

# నెంబర్ ప్లేట్ లేకుంటే ద్విచక్ర వాహనాలు సీజ్

న్యూఢిల్లీ, మే 17 :ఇటీవల హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్ కేసులు ఎక్కువయ్యాయి. రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని కొందరు చైన్ స్నాచర్లు మెడలో వస్తువులు కట్టేస్తున్నారు. ఒక్కోసారి మహిళలు తీవ్రంగా గాయపడడమే కాదు.. మృత్యువాత పడుతున్న ఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి.

అలాంటి వారిని పట్టుకోవాలంటే పోలీసులకు నెంబర్ ప్లేట్లు చాలా ముఖ్యం. అయితే ఇటీవల ఇలాంటి సందర్భాల్లో సీసీ కెమెరాలను పరిశీలించగా చాలా మంది నంబర్ ప్లేట్ లేని వాహనాలను నడుపుతున్నట్లు తేలింది. కాగా దొంగలు నడిపే బైక్స్, కార్ల నెంబర్ ప్లేట్ కనిపించకుండా చేస్తు.. అర్థం కాని నెంబర్ల ఉపయోగిస్తున్నారు. దీంతో దొంగలను పట్టుకోవడం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారింది.

ఈ క్రమంలో హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఎక్కడపడితే అక్కడ సీజ్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో సైఫా బాద్ పోలీసులు చేపట్టిన డ్రైవ్‌లో నంబర్ ప్లేట్లు లేని పలు వాహనాలను నేడు సీజ్ చేశారు. తొలిరోజు 20కి పైగా బైక్‌లను సీజ్ చేశారు. సిబుక్ లో ఉన్న కొత్త నంబర్ ప్లేట్లను బిగించిన తర్వాతే వాహనాలను ఇస్తామని పోలీసులు అంటున్నారు.

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు.

# రక్తపోటు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

**–జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత**



కరీంనగర్, మే 17 : (నేటినిజం ప్రతినిధి) ప్రపంచ అధిక రక్తపోటు రోజు నిర్వహిస్తున్న సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ వెబ్నర్ నిర్వహించగా, ఈ వెబ్నార్ లో జిల్లాలోని డాక్టర్ సుజాత, జిల్లా వైద్యం, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరి ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ జిల్లాలో అధిక రక్తపోటు గల కారణాలు అధిక రక్తపోటు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పైన ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఒక నెలపాటు నిర్వహించాలని సూచించారు. అధిక రక్తపోటు సాధారణంగా 30 పైబడిన వారికి అనారోగ్య అలవాట్లు కారణంగా రావచ్చు. లక్షణాలు తీవ్ర తలనొప్పి, దృష్టి లోపం, శ్వాస తీసుకోవడంలో సమస్య, చాతి నొప్పి, అలసట, మూత్రంలో రక్తం రావడం, గుండె వేగంగా కొట్టుకోవడం, మొదలైన లక్షణాలు కనిపించవచ్చని, పై లక్షణాలు ఉన్నటువంటి వారు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంప్రదించి మందులు ఉచితంగా పొందవచ్చునని పేర్కొన్నారు. దీనివలన గుండెపోటు, పక్షవాతం, మూత్రపిండాల వ్యాధి, మొదలగు దీర్ఘకాల వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్త పడవచ్చునన్నారు. అదేవిధంగా అధిక రక్తపోటు గురికాకుండా ఉండాలంటే మంచి ఆరోగ్య అలవాట్లు పాటించవలెనని, అవి మంచి ఆహారము, ఆకుకూరలు, గుడ్లు, రోజు ఉదయం 30 నిమిషాలు నడక యోగ మెడిటేషన్ లాంటి దినచర్యలో భాగంగా చేసుకోవాలని, అదేవిధంగా ఆహారంలో అధిక ఉప్పును నివారించి ధూమపానం, మద్యపానం పూర్తిగా మానివేయవలెనని సూచించారు. జంక్ ఫుడ్, ఫ్రైడ్ చికెన్ మటన్ లాంటి పదార్థాలు తక్కువగా భుజించాలని, పైన తెలిపిన అలవాట్ల ద్వారా హైపర్ టెన్షన్ రక్తపోటును నివారించవచ్చునని తెలిపారు.

# దుబాయ్ పర్యటనలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, మే 17 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వల్ప విరామం నిమిత్తం శుక్రవారం దుబాయ్ పర్యటనకు వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో బిజీగా ఉన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నారైల కోరిక మేరకు దుబాయ్ కి వెళ్లారు. వారం రోజులపాటు ఎమ్మెల్యే దుబాయ్ లో పర్యటించినట్లు వారు తెలిపారు. దుబాయ్ వెళ్లిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు చందుర్తి మండల ఎన్నారైలు మోతే బాబు, కటు కం రవి, బుల్లి కుమార్, ఆకుల గగన్, గోలి తిరుపతి, ఊరడి మధు తదితరులు ఎయిర్పోర్టులో స్వాగతం పలికారు.

# ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దుబాయ్ పర్యటన



రాజన్న సిరిసిల్ల, మే 17 :(నేటినిజం ప్రతినిధి): పభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ విదేశీ పర్యటనలో భాగంగా శుక్రవారం దుబాయ్ కి చేరుకున్నారు. ఈ సందర్భంగా దుబాయ్ లో ఎన్నారైలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రవాస భారతీయులు ఆది శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికారు.

# 'డిష్ టీవీ స్మార్ట్+' పేరుతో వినూత్న ఆఫర్

**–అదనపు ఖర్చు లేకుండా ఏ స్క్రీన్‌లోనైనా, ఎక్కడనుండైనా వీక్షించడానికి యాక్సెస్**




హైదరాబాద్ మే 17 (ఎక్స్ ప్రెస్ న్యూస్); డిష్ టివి, భారతదేశంలోని వినోద రంగాన్ని మరింత వినోదాత్మకంగా మార్చడానికి డిష్ టీవీ ఒక సంచలనాత్మక చొరవను ప్రారంభించింది. ప్రముఖ డిటిహెచ్ ప్రొవైడర్‌గా, ఇది 'డిష్ టీవీ స్మార్ట్+' పేరుతో తన వినూత్న ఆఫర్‌ను ప్రారంభించింది. ఈ ఆవిష్కరణ పరిశ్రమలో ఒక అగ్రగామి చర్యను సూచిస్తుంది, కస్టమర్‌లకు టీవీ మరియు ఓటిటి కంటెంట్‌లను అదనపు ఖర్చు లేకుండా ఏ స్క్రీన్‌లోనైనా, ఎక్కడనుండైనా వీక్షించడానికి యాక్సెస్‌ని అందిస్తుంది. ఈ చొరవ సౌలభ్యం, సౌకర్యం మరియు విస్తరించిన వినోద ఎంపికలకు ప్రాధాన్యతనిస్తుంది, కస్టమర్‌లు వారి వీక్షణ అనుభవాన్ని వారి ప్రాధాన్యతలకు అనుగుణంగా అనుకూలీకరించే అవకాశాన్ని వారికి అందిస్తుంది. 'డిష్ టివి స్మార్ట్+' సేవ ద్వారా, డిష్ టివి మరియు ఆ2ఊ కస్టమర్‌లు, కొత్త లేదా ఇప్పటికే ఉన్న సబ్‌స్క్రైబర్‌లు ఇద్దరూ ఇప్పుడు వారి ఎంచుకున్న టీవీ సబ్‌స్క్రిప్షన్ ప్యాక్‌తో పాటు ప్రముఖ ఓటిటి యాప్‌లను వీక్షించవచ్చు. ఈ సర్వీస్ ఎకోసిస్టమ్ వాచొ ఓటిటి సూపర్ యాప్, సెట్–టాప్ బాక్స్‌లు మరియు స్మార్ట్ ఆండ్రాయిడ్ ూఱల వంటి స్మార్ట్ పరికరాలను ఉపయోగించి, లొకేషన్ లేదా టైమ్‌తో సంబంధం లేకుండా ఏదైనా స్క్రీన్‌పై వినోదాన్ని సులభతరం చేస్తుంది. డిష్ టీవీ ప్రముఖ టీవీ మరియు మొబైల్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుల (ూఇఓలు)తో కూడా భాగస్వామిగా ఉండి, ఈ డివైజుల్లో తమ సేవలను సజావుగా పొందుపరచడానికి, మొత్తం వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరుస్తుంది. ఈ కార్యక్రమంలో డిష్ టీవీ స్మార్ట్+ సేవలను ఆవిష్కరించిన నటి శ్రద్ధా దాస్ మాట్లాడుతూ, "భారతీయ సినిమా విషయానికి వస్తే, బాలీవుడ్ అందలి మదిలోకి వస్తుంది. అయితే, ఇటీవలి కాలంలో, భారతదేశంలో ప్రాంతీయ సినిమా ఊపందువడమే కాకుండా మంచి గుర్తింపు పొందుతోంది. మరాఠీ, తమిళం, తెలుగు మరియు మలయాళం వంటి చిత్ర పరిశ్రమలలో అదరణపొందిన మేము డిష్ టీవీ స్మార్ట్+ సేవలతో మరిన్ని భాషలలో గుర్తింపు పొందుతామని నేను నమ్ముతున్నాను. ఓటిటి మరియు టీవీని ఒకే వేదిక క్రిందకు తీసుకురావడానికి డిష్ టివి యొక్క వినూత్న విధానం సంచలనాత్మకమైనది, ఇది భాష లేదా శైలితో సంబంధం లేకుండా వినోదాన్ని పొందేలా చేస్తుంది. డిష్ టీవీ స్మార్ట్+ సేవలు వినోదాన్ని విప్లవాత్మకంగా మారుస్తాయని నేను విశ్వసిస్తున్నాను. ఈ మార్పులో భాగమైనందుకు నాకు చాలా సంతోషంగా ఉంది" అని తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ దోభాల్, సిఇఒ, డిష్ టివి ఇండియా లిమిటెడ్, మాట్లాడుతూ, "డిష్ టీవీ ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు తమ ఇష్టమైన కంటెంట్‌ను ఆస్వాదించడానికి కొత్త మార్గాలను అందించడం ద్వారా వినోద రంగాన్ని మార్చింది. ఈ కొత్త ప్రతిపాదనతో, లీనమయ్యే మరియు అందుబాటులో ఉండే వినోద అనుభవాల కోసం కొత్త ప్రమాణాన్ని సెట్ చేస్తూ, మేము మరింత గొప్ప మార్పును తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాము. 'డిష్ టీవీ స్మార్ట్+' సేవలను ప్రారంభించడం ఒక గొప్ప వినోదాత్మకతను సూచిస్తుంది; భారతదేశంలో వినోద వినియోగాన్ని పునర్నిర్వచించాలనే దృక్పథాన్ని ఇది కలిగి ఉంది, ఇది మరింత తెలివిగా మరియు పెద్దదిగా మారుతుంది. చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నప్పుడు, ప్రజలు తరచుగా అధికంగా భావిస్తారు. సమగ్రమైన మరియు అన్నీ కలిసిన వినోద పరిష్కారాన్ని అందించడం ద్వారా వారి ఎంపికలను సులభతరం చేయడమే మా లక్ష్యం అని అన్నారు

# వృద్ధుడ్ని సజీవంగా పాతిపెట్టిన యువకుడు.. రక్షించిన పోలీసులు

న్యూఢిల్లీ, మే 17 : యువకుడు దారుణానికి పాల్పడ్డాడు. ఒక వృద్ధుడ్ని సజీవంగా పాతిపెట్టాడు. (నీశ్రీట ఎజీని ఎబీతీతివట జీశ్రీతిలవ) నాలుగు రోజుల తర్వాత పోలీసులు అతడ్ని కాపాడారు. అక్కడ గాయాలతో మరణించిన వృద్ధురాలిని కూడా ఆ యువకుడు హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. సోవియట్ రిపబ్లిక్‌లో భాగమైన తూర్పు యూరోపియన్ దేశం మోల్డోవాలో ఈ సంఘటన జరిగింది. ఒక ఇంట్లో 74 ఏళ్ల వృద్ధురాలు మరణించి ఉన్నట్లు ఆమె బంధువు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అయితే పోలీసులకు ఆ సమీపం నుంచి మూలుగులు వినిపించాయి. దీంతో ఒక చోట తవ్వారు. అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లే ప్రవేశ మార్గాన్ని మట్టితో కప్పినట్లు గుర్తించారు. ఆ మట్టిని తొలగించగా నాలుగు రోజుల పాటు లోపల ఉన్న వృద్ధుడ్ని బయటకు తీశారు. చికిత్స కోసం వెంటనే ఆసుపత్రికి తరలించారు.కాగా, 16 ఏళ్ల యువకుడితో కలిసి తాను మద్యం సేవించినట్లు ఆ వృద్ధుడు తెలిపాడు. తమ మధ్య వాగ్వాదం జరుగడంతో అతడు తనని కొట్టి నేలమాళిగలో ఉంచి ప్రవేశ ద్వారంపైన మట్టికప్పి సజీవ సమాధి చేసినట్లు పోలీసులకు చెప్పాడు.మరోవైపు అక్కడి ఇంట్లో మరణించిన వృద్ధురాలిని కూడా ఆ యువకుడు హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ యువకుడ్ని అరెస్ట్ చేసి ఈ సంఘటనపై ప్రశ్నిస్తున్నారు. కాగా, నేలమాళిగలో నాలుగు రోజులు సజీవంగా సమాధి అయిన వృద్ధుడ్ని బయటకు తీసి కాపాడిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.